بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

సంపుటి 6 సంచిక 03

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

**21 జనవరి 2021, 07 జమాది ఉస్సాని 1442 హిజ్రి ఖమ్రి, 21 సులహ్ 1400 హిజ్రి శంసి.**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! (ఆమీన్).

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

یٰۤاَیُّہَا الَّذِیۡنَ اٰمَنُوۡۤا اٰمِنُوۡا بِاللّٰہِ وَرَسُوۡلِہٖ وَالۡکِتٰبِ الَّذِیۡ نَزَّلَ عَلٰی رَسُوۡلِہٖ وَالۡکِتٰبِ الَّذِیۡۤ اَنۡزَلَ مِنۡ قَبۡلُ ؕ (النساء:137)

అనువాదం: ఓ విశ్వాసులారా! అల్లాహ్‌ను, అతని ప్రవక్తను, ప్రవక్తతో అవతరింపజేసిన పవిత్ర గ్రంథమును, పూర్వము అతడు అవతరింప జేసిన గ్రంథాలను విశ్వసించుడు. (నిసా: 137).

**ఈ సంవత్సరం జమాఅత్ కొరకు, మానవత్వానికి శుభదాయకము కావాలని దుఆ చేయండి.**

**తనకు చాలా పెద్ద పని అప్పగించబడెనని ప్రతి అహ్మది గుర్తుంచుకోవలెను. దానిని నెరవేర్చుటకు తమలో, తమ సమాజములో, అహ్మదియ్య సమాజములో ప్రేమానురాగము, సోదరభావమును కల్పించుకొనవలెను. అనంతరం హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎగుర వేసిన పతాకము నీడన ప్రపంచాన్ని చేర్చవలెను. అది అల్లాహ్ తఆలా దైవ ఏకత్వ పతాకము. అప్పుడే మనము మన బైఅత్ ఉద్దేశములో సఫలము కాగలము. అప్పుడే మనము మన బైఅత్ హక్కును నెరవేర్చినవారము కాగలము. అప్పుడే మనము అల్లాహ్ తఆలా శుభములకు వారసులము కాగలము.**

**సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ జనవరి 1, 2021 నాటి తమ జుమా ప్రసంగంలో ఈ విధముగా తెలిపారు:-**

నేడు నూతన సంవత్సరపు మొదటి రోజు, మొదటి జుమా కూడ. ఈ సంవత్సరం జమాఅత్ కొరకు, మానవత్వానికి శుభదాయకము కావాలని దుఆ చేయండి. మనము కూడ మన కర్తవ్యమును నెరవేర్చుతు గతము కంటే ఎక్కువ అల్లాహ్ వైపు మోకరిల్లువారము, తమ ప్రార్థన ప్రమాణమును పెంచువారము అగుదుము గాక! ప్రపంచీకులు కూడ తమ జన్మ ఉద్దేశమును అర్థము చేసుకుంటు అల్లాహ్ తఆలా హక్కును చెల్లించువారగుదురు గాక! ఒకరు మరొకరి హక్కులను హరించే బదులు అల్లాహ్ తఆలా ఆదేశములను ఆచరిస్తు ఒకరు మరొకరి హక్కులను చెల్లించువారగుదురు గాక! లేనిచో అల్లాహ్ తఆలా తమ పద్ధతిలో ప్రపంచీకుల దృష్టిని వారి విధుల వైపు మళ్ళించును. మనము, ప్రపంచీకులందరు ఈ విషయమును అర్థము చేసుకొని, తమ అంతమును సవరించుకున్నచో బాగుండును.

మనము మన కర్తవ్యమును ఈ తరహాలో చెల్లించినప్పుడే, ప్రజలకు ఈ తరహాలో నచ్చచెప్పినప్పుడే ఈ సంవత్సరం శుభాకంక్షల సంవత్సరమగును. ఇదంతా చేయుటకు మనము మన స్థితిగుతలను పరిశీలించుకోవలెను. అల్లాహ్ తఆలా హక్కులను స్వచ్ఛందంగా చెల్లించు విధంగా, దాసుల హక్కులను కూడ చెల్లించు విధంగా ఈ కాలపు ఇమామ్, మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్‌ను విశ్వసించినవారమైన మన పరిస్థితులు మారినవా! లేదా ఇంకా మన సంస్కరణ, ఒకరు మరొకరి ప్రేమానురాగ, మనోభావాలను ఉన్నత ప్రామాణానికి చేర్చుకోవలసిన అవసమున్నదా అని ఆత్మ పరిశీలన చేసుకోవలెను. తనకు చాలా పెద్ద పని అప్పగించబడెనని ప్రతి అహ్మది గుర్తుంచుకోవలెను. దానిని నెరవేర్చుటకు తమలో, తమ సమాజములో, అహ్మదియ్య సమాజములో ప్రేమానురాగము, సోదరభావమును కల్పించుకొనవలెను. అనంతరం హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎగుర వేసిన పతాకము నీడన ప్రపంచాన్ని చేర్చవలెను. అది అల్లాహ్ తఆలా దైవ ఏకత్వ పతాకము. అప్పుడే మనము మన బైఅత్ ఉద్దేశములో సఫలము కాగలము. అప్పుడే మనము మన బైఅత్ హక్కును నెరవేర్చినవారము కాగలము. అప్పుడే మనము అల్లాహ్ తఆలా శుభములకు వారసులము కాగలము. అప్పుడే మనము క్రొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలుపుటకు, స్వీకరించుటకు అర్హులము కాగలము. అల్లాహ్ తఆలా ఇందుకు మనందరిని అనుగ్రహించుగాక! ప్రతి అహ్మదీ పురుషుడు, స్త్రీ, యువకుడు, బాలుడు ఈ విషయమును గ్రహించుతు ఈ సంవత్సరం నేను ప్రపంచములో విప్లవము సృష్టించుటకు తన ప్రతిభను మొత్తం వినియోగిస్తానని ప్రతిజ్ఞ చేయవలెను. ఇందుకు అల్లాహ్ తఆలా ప్రతి అహ్మదీని అనుగ్రహించుగాక!

హజ్రత్ ముహమ్మద్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెచ్చిన దైవ ఏకత్వ జెండాను ప్రపంచములో నలు వైపుల మనము ఎగురవేసినప్పుడే మనకు సంవత్సరం ఆరంభ సంతోషములు లేదా పండుగ సంతోషములు నిజమైన రీతిలో లభించును. మానవులు మానవ విలువలను గుర్తించినప్పుడు, పరస్పరం ద్వేషములు ప్రేమగా మారినప్పుడు ఆనందములు కలుగును. ఈ సంతోషము కలుగుటకు కూడ అల్లాహ్ తఆలా తగిన ఏర్పాట్లు చేయుగాక! అవతరించిన మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్‌ను విశ్వసించుటకు ముస్లిం పక్షమును కూడ అనుగ్రహించు గాక! అల్లాహ్ తఆలా, అతని దాసుల హక్కులను చెల్లించుటకు శ్రద్ధ వహించాలని ప్రపంచమునకు కూడ తెలివి తేటలు ప్రసాదించుగాక! ప్రతి దేశములో ప్రతి అహ్మదీని అల్లాహ్ తఆలా రక్షించు గాక! ఈ సంవత్సరము ప్రతి అహ్మదీ కొరకు, ప్రతి మానవుని కొరకు కరుణ, శుభములతో కూడినదగుగాక! గత సంవత్సరములలో అల్లాహ్ తఆలా కోపమునకు కారణమగు మనతో సంభవించిన లోపాలు, తప్పుల నుండి అల్లాహ్ తఆలా మనందరిని రక్షించుగాక! వాటి వలన మనము కొన్ని బహుమానములను కోల్పోయాము. అల్లాహ్ తఆలా తమ బహుమానములు, శుభములకు మనందరిని వారసులు చేయు గాక! మనము స్వచ్ఛమైన విశ్వాసులము అగుదుము గాక! ఈ దుఆలకు మనందరిని అనుగ్రహించు గాక!.. (ఆమీన్).

## ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలు

**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆల అద్భుతాలు:**

(955) హజ్రత్ బరాఅ బిన్ ఆజిబ్ రజియల్లాహు ఇలా ఉల్లేఖించారు: ఈదుల్ అజ్‌హా రోజున నమాజ్ తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మమ్ము ఉద్దేశిస్తూ ఇలా తెలిపారు: ఎవరైతే మా నమాజ్ వలే నమాజ్‌ను సల్పునో, మేము ఇచ్చిన విధముగా ఖుర్బాని ఇచ్చునో అతడు సరైన విధముగా ఖుర్బాని ఇచ్చాడని అర్థం. కాని ఎవరైతే నమాజ్ కంటే ముందుగా ఖుర్బానిని ఇచ్చేదరో వారు నమాజ్ కంటే ముందుగా ఇచ్చినందున అది ఖుర్బాని అనబడదు. అప్పుడు హజ్రత్ బరాఅ బిన్ ఆజిబ్ మామగారైన హజ్రత్ అబూ బుర్దా బిన్ నియాజ్ రజి ఇలా విన్నవించుకున్నారు: ఓ రసూలుల్లాహ్! నేను నా మేకను నమాజ్ కంటే ముందుగానే ఖుర్బాని ఇచ్చాను. ఈ రోజు తినిత్రాగే రోజు అని నేను భావించాను. కావున నేను ముందుగా మా ఇంట్లోనే మేకను ఖుర్బాని ఇవ్వాలని నిశ్చయించుకొని మేకను కోసి నమాజ్‌కు రావడానికి ముందు భోజనం చేసి వచ్చాను. అందుకు హుజూర్ (స) నీ మేక కేవలం మాంసం కోసం కోసిన మేకయే అవుతుంది అని తెలిపారు. అందుకు వారు ఓ రసూలుల్లాహ్ ! సల్లల్లాహు అలైహి వసల్లం నా వద్ద ఒక సంవత్సరపు ఒక మేక పిల్ల ఉన్నది అది నాకు రెండు మేకల కంటే ఎంతో ఇష్టమైనది. నేను దానిని నా వైపు నుండి ఖుర్బానిగా కోయవచ్చునా? అని అడిగారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మంచిది. నీకు అనుమతి గలదు. కాని నీ తరువాత మరెవరికి కూడ ఇందుకు అనుమతి ఉండదు అని సమాధానం ఇచ్చారు.

(సహి బుఖారి, కితాబుల్ ఈదైన్, సంపుటి 02, ప్రచురణ 2006, ఖాదియాన్).

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

لَا اِلٰہَ اِلَّا اللّٰہُ مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰہِ

భూమిపై దైవ ప్రవక్తలు అవతరించినప్పుడు ప్రపంచ వాసులు వారిని వ్యతిరేకించినారు, తిరస్కరించినారు. దైవ మార్గములో ఆది నుండి కొనసాగుతున్న ఒక పద్ధతి, అలాంటి సందర్భాలలో అల్లాహ్ తాలా దైవ ప్రవక్తలకు సహాయాన్ని అందించి వ్యతిరేకులను నాశనం చేసినేను ఉన్నానని తన ఉనికిని చాటుకుంటాడు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ కాలంలో దైవ సందేశహరుని రూపంలో అవతరించారు. తమరికి పూర్వం వచ్చిన సందేశహరుల వలే తమలో కూడ రెండు ప్రత్యేక లక్షణాలు ఉండేవి. ఒకటి అల్లాహ్ తో గొప్ప ధ్యానము, రెండవది దైవ దాసులతో అపార ప్రేమను కల్గి ఉండేవారు.

మానవ జాతి పట్ల తమరికి గల ప్రేమను తమరు ఇలా వ్యక్త పరుస్తున్నారు.

" నేను చాలా వినయ విధేయతలతో ముస్లిం, క్రైస్తవ మరియు హిందు ధర్మ పండితులకు ఈ ప్రకటన ద్వారా తెలుపునదేమనగా, సాంఘీకపరమైన, విశ్వాసపరమైన లోపాలను సవరించుటకు ప్రపంచములో అవతరించబడినాను. నేను హజ్రత్ ఈసా (అ)ను పోలి ఉన్నాను. అందుచే నేను మసీహ్ మౌవూద్ అని పిలువ బడుదును. నేను అసాధారణ చిహ్నముల ద్వారా పవిత్ర బోధనల ద్వారా ప్రపంచములో సత్యాన్ని విస్తరింపజేయుటకు అజ్ఞాపించబడినాను. ధర్మం కొరకు ఖడ్గము నుపయోగించుటకు మరియు మానవులను హతమార్చుటను నేను వ్యతిరేకిస్తాను,ముస్లింల నుండి ఇలాంటి తప్పిదాలను దూరం చేసి స్వచ్ఛమైన నైతికత న్యాయము సహనము వైపు వారిని ఆహ్వానించుటకు నేను ప్రయత్నింతును. నేను సమస్త ముస్లింలతో, క్రైస్తవులతో, ఆర్యులతో తెల్పునదేమనగా ప్రపంచములో నాకు శత్రువులెవరు లేరు. మానవాళిని నేను దయగల తల్లి వలే , అంతకంటే ఎక్కువగా ప్రేమిస్తాను. నేను కేవలం సత్యాన్ని నాశనం చేయు తప్పుడు నమ్మకాలను వ్యతిరేకిస్తాను. మానవ సానుభూతి నా బాధ్యత. అసత్యం, విగ్రహారాధన, కౄరత్వం, చెడు కార్యం, అన్యాయం మరియు అసాంఘీక కార్యాలను వ్యతిరేకించుట నా నియమము. " (అర్బయీన్ భాగం 1, రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 343)

తమరు (అ) హెచ్చరిస్తూ ఇలా ఉపదేశించారు. " నేను నీవెంట ఉన్నాను, నా ఆకాశ సైన్యం నీ వెంట గలదని ప్రతి రాత్రి ( అల్లాహ్ తాలా ) నాకు ధైర్యాన్నిస్తుంటాడు. సత్యవంతులు మరణించిన తరువాత అల్లాహ్‌ను చూస్తారు. అల్లాహ్ ప్రమాణముగా నేను ఇప్పుడు కూడ అతనిని చూస్తున్నాను. ప్రపంచము నన్ను గుర్తించదు. కాని నన్ను పంపినవాడు తప్పక నన్ను గుర్తించును. వారు పొరపడుతున్నారు, దురదృష్టవంతులు నా నాశనాన్ని కోరుకుంటున్నారు. నిజమైన యజమాని నాటిన వృక్షాన్ని నేను. నన్ను నాశనం చేయదలచినవాడు ఖారూన్, యహూద, ఇస్కర్ యూతి మరియు అబూజహల్‌గా మారును. " (తోహఫ గోలిడ్వియా అనుబంధము, రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 49)

గుర్తుంచుకోదగిన విషయమేమనగా, అవతార పరుషులను వ్యతిరేకించిన వారు, వారిని పరిహసించిన వారు ఇతరులకు గుణపాఠం కల్గించు విధముగా మరణాన్ని పొందినారు. ఏ ధర్మ చరిత్రను చదివినా ఇలాంటి ఉదాహరణలు లభించును. రామాయణం చూసినట్లయితే అందులో రామునికి వ్యతిరేకముగా రావణుడు నిలబడినాడు. అధికార బలం, సైన్య బలం వున్నా కూడ నాశనం అయినాడు. భయంకర మరణాన్ని చవిచూశాడు. హజ్రత్ మూసాకు వ్యతిరేకముగా ఫిర్ఔన్ మరియు అతని సైన్యం నిలబడింది. కాని అల్లాహ్ కోరిక మేరకు వారు హతమార్చబడినారు. ఇలాంటి దైవిక పరంపర అనుసారముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) జీవితమును పరిశీలించినచో తమరికి లభించు విజయాలతో పాటు తమరి వ్యతిరేకుల భయంకర జీవిత ఘటనలు మనకు కోకొల్లలుగా కనిపిస్తాయి. తమరిని వ్యతిరేకించిన మొదటి వ్యక్తి అహ్లే హదీస్ ఫిర్కా నాయకుడు, తమరి బాల్య పరిచయస్తుడు మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రచన బరాహీనే అహ్మదియ్య ప్రచురణ సమయంలో ఈయన గొప్ప సమీక్ష వ్రాసారు. తమరి సాటిలేని సేవలను కొనియాడారు. కాని తమరు (అ) మసీహ్ మౌవూద్‌గా ప్రకటణ చేసిన తరువాత అతడు జమాఅత్‌ను నామరూపం లేకుండా చేయుటకు శత విధాల ప్రయత్నించాడు. నేనే అతనికి కీర్తి ప్రసాదించాను. నేనే అతన్ని అపకీర్తి పాలు చేస్తానని ప్రకటించాడు. తుదకు తమరికి వ్యతిరేకముగా " కుఫర్" అవిశ్వా తీర్మాణము సిద్ధము చేసి భారతదేశ ప్రముఖ ధార్మిక పండితులు మౌల్వీ నజీర్ హుస్సేన్ దహ్‌ల్వీతో ధృవీకరణ సంతకం చేయించాడు. అంతేగాకా భారతదేశ నలుమూలాలలో ప్రయాణం చేసి దాదాపు రెండు వందల మంది ధార్మిక పండితులతో సాక్ష్యాలు సేకరించి పత్రికలో ప్రచురించాడు. దీని ఫలితముగా యావత్ భారతదేశంలో తమరి (అ) కి వ్యతిరేకముగా ప్రత్యర్థుల అగ్ని జ్వాలలు కమ్ముకున్నాయి. ఇది సాధారణ తీర్మాణము కాదు. దీని వలన వారి వ్యతిరేకత అధికమయ్యింది. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇలా ఉపదేశించారు.

" ఈ దుర్మార్గుడు ఇస్లాం చరిత్రలో గతంలో ఎన్నడు లేని విధముగా కలహము సృష్టించాడు. ఆ అవిశ్వాస తీర్మానముపై మసక భావాలు కలిగిన నజీర్ హుస్సేన్‌తో ముద్ర వేయించాడు. కొన్ని వేల మంది ముస్లింలను అవిశ్వాసులని, నరకవాసులని నిర్ణయించాడు. వీరు అవిశ్వాసంలో క్రైస్తవులను మించినవారని ఎన్నో సాక్ష్యాలను సేకరించాడు. అన్ని బంధుత్వాలు విచ్ఛిన్నం అయినాయి. అన్నదమ్ములు, తండ్రి కొడుకులు విడిపోయారు. ఎంత భయంకర సంక్షోభము ఏర్పడినదంటే దీని వలన నేటి వరకు ఎందరో దైవ సత్యదాసులు, ఇస్లాం ధర్మ పండితులు, దైవభీతి గలవారు అవిశ్వాసులుగా, నరకవాసులుగా పరిగణించ బడుచున్నారు."

మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)ను అసత్యవాదని, దజ్జాల్ అని తన పత్రిక ఇషాతు సున్నలో ప్రతిరోజు వ్రాసేవాడు. తమరి(అ) కి నష్టము చేకూర్చుటకు ఎంతటి చెడు మార్గాన్నైన అవలంభించేవాడు. కొంత కాలం తరువాత ఒక క్రైస్తవ ఫాదరి డా॥ హన్‌రి మార్టన్ క్లర్క్ తమరి (అ) పై హత్యా ప్రయత్నం క్రింద అసత్య వ్యాజ్యము మోపినప్పుడు ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ తమరి(అ) కి వ్యతిరేకముగా సాక్ష్యము ఇచ్చుటకు కోర్టుకు వచ్చాడు. క్రైస్తవుల అసత్య ఆరోపణలను బలపరుస్తూ సాక్ష్యమిచ్చాడు. కాని కోర్టు ఈ సాక్ష్యాన్ని సొంత కక్ష సాధింపు చర్యగా భావించి కొట్టివేసింది.

అదే విధముగా ఒక పోలీస్ డిప్యూటి ఇన్స్‌పెక్టర్ ముహమ్మద్ బక్ష్ తమరి(అ)పై వేసిన వ్యాజ్యములో ఆజ్యము పోయుటకు ముహమ్మద్ హుస్సేన్ అక్కడికి చేరుకున్నాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) తన వ్యతిరేకులనుద్దేశించి కొంత కఠిన పదజాలంతో వ్రాసిన కొన్ని రచనలను కోర్టు ముందు ప్రవేశపెట్టి ఇలాంటి రచనలు చేసే వ్యక్తి ప్రజా శాంతికి ఎంతటి భంగం కల్గిస్తాడో చూడండని ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ కోర్టును ప్రశ్నించాడు. దైవ నిర్ణయం ప్రకారం అతడు ఇక్కడ కూడ తన ప్రణాళికలో విఫలమయ్యాడు. కోర్టు అతని ఆరోపణల పట్ల చర్య తీసుకునే బదులు అతడు మసీహ్ మౌవూద్ (అ) కు వ్యతిరేకంగా సంస్కార రహితమైన రచనలు తన పత్రికా ఇషాతు సున్నాలో చేసినందు వలన కఠినంగా మందలించబడినాడు. ప్రేక్షకునిగా అక్కడికి వచ్చిన అతనిని ఇక మీదట నీవు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) నుద్దేశించి ఎలాంటి అనుచిత మాటలు వ్రాయకూడదని కఠినంగా హెచ్చరించి సంతకం తీసుకోవడం జరిగింది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ దైవ నిర్మూలన గూర్చి ఇలా ఉపదేశించారు. " అతడు అత్యుత్సాహంతో నన్ను అవిశ్వాసుడన్నాడు. మరియు నన్ను అవిశ్వాసి, దజ్జాల్, అసత్యవాది అని తీర్మాణము ప్రవేశపెట్టినాడు. ముస్లింలను కలిమ చదువు వారిని అవిశ్వాసులని తీర్మాణించే ముందు అల్లాహ్ తో కొంచం కూడ భయపడలేదు. ఎందరో దైవా దాసులను, దైవ గ్రంథ అనుసారముగా జీవితాన్ని గడుపువారిని ఇస్లాం ధర్మము నుండి వేరు చేయునప్పుడు కొంచం కూడ అల్లాహ్‌కు భయపడలేదు. కాని జిల్లా మెజిస్ట్రేట్ ఒకసారి బెదిరించగానే నేను ఇక ముందు వారిని అవిశ్వాసుడని, దజ్జాల్ మరియు అసత్యవాదియని ఎన్నడూ అనన‌ని స్వీకరించాడు. తానే స్వయముగా తీర్మాణము సిద్ధము చేశాడు. మరియు అధికారుల భయంతో ఆ నిర్ణయాన్ని రద్దు చేశాడు.

(10వ పేజిలో చదువుము)

# జుమా ప్రసంగము

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ రజిను రెండు సార్లు తమ సోదరుడిగా ప్రకటించుకున్నారు. మొదటి సారి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాలో ఉన్నటువంటి ముహాజిర్ల మధ్య సోదరత్వంను ఏర్పర్చినారు. రెండవసారి మదీనాకు ప్రస్థానం చేసిన తరువాత హుజూర్ (స) ముహాజిర్లు మరియు అన్సార్‌ల మధ్య సోదరత్వంను ఏర్పర్చినారు. రెండు సార్లు హుజూర్ (స) హజ్రత్ అలీ రజితో ఈ విధముగా అన్నారు: అంత అఖీ ఫిద్దునియాం వల్ ఆ ఖిరతి. నీవు ఈ ప్రపంచంలో మరియు పరలోకంలో నాకు సోదరుడివి.

హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతినిధిగా ప్రతి యుద్ధంలో పతాకమును చేత పట్టుకునేవారు. కాని యుద్ధం ప్రారంభం కాగానే ఆ పతాకంను హజ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ రజి పట్టుకునే వారు.

బదర్ యుద్ధం రోజున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నా గురించి, హజ్రత్ అబూ బకర్ గురించి ఈ విధముగా అన్నారు: మీ ఇరువురిలో ఒకరి కుడివైపు జిబ్రాయీల్ మరొకరి కుడి వైపు హజ్రత్ మీకాయిల్‌లు ఉన్నారు. మరియు హజ్రత్ ఇస్రాఫీల్ గొప్ప దేవదూత, ఆ దూత కేవలం యుద్ధ సమయంలోనే ప్రత్యక్షమై వరుసల మధ్యలో ఉంటాడు.

హజ్రత్ ఫాతిమా రజి హజ్రత్ ఖదీజా రజి కు జన్మించిన సంతానంలో అందరి కన్న చివరి సంతానం. కావున హుజూర్ (స) తమ సంతానంలో హజ్రత్ ఫాతిమా రజిను అందరి కంటే ఎక్కువ ప్రేమగా చూసుకునేవారు. పైగా వారికి ఉన్న విశిష్ట లక్షణాల కారణముగా ఇతరుల కంటే వారే ఎక్కువ ప్రేమకు అర్హురాలుగా చెప్పుకోవచ్చును.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ రజి ఇంటికి చేరుకున్నారు. కొద్దిగా నీళ్ళు తెప్పించి దుఆ చేశారు. ఆ తరువాత ఆ నీటిని హజ్రత్ ఫాతిమా రజి మరియు హజ్రత్ అలీ రజిల మీద చల్లుతూ ఈ దుఆ చేశారు. అల్లాహుమ్మ బారిక్ ఫీహిమా వ బారిక్ అలైహిమా వా బారిక్ లహుమా నస్‌లిహుమా అనగా ఓ మా అల్లాహ్! నీవు వీరి ఇరువురి కలయికను శుభప్రదము చేయుము. వారి వైవాహిక జీవితంలో కూడ శుభములను కల్పించుము. ఇతరులతో ఉండే అనుబంధాలలో కూడ శుభములను కల్పించుము. వారి సంతానంలో కూడ శుభములను కల్పించుము.

ప్రస్తుతం పాకిస్తాన్‌లోని పరిస్థితులు మరింత కఠిన తరమగుతున్నాయి. కొందరు ప్రభుత్వ అధికారులు మౌల్వీల మాటలు పట్టుకొని, వారితో ఒప్పందములు కుదుర్చుకొని మనకు ఎంత వరకు నష్టము కలిగించగలరో అంత వరకు నష్టము కలిగించుటకు ప్రయత్నిస్తున్నారు. అందుకే ప్రత్యేకంగా దుఆలు చేయండి. రబ్వాలో నివాసముంటున్న అహ్మదీయులను, పాకిస్తాన్‌లోని ఇతర నగరములలో నివాసముంటున్న అహ్మదీయులను ప్రతి అహ్మదీని అల్లాహ్ తఆలా రక్షించుగాక! దుష్టుల దుష్టత్వము నుండి వారిని రక్షించుగాక! వారి భయంకర, ప్రమాదకర ప్రణాళికల నుండి కాపాడు గాక! వ్యతిరేకులను శిక్షించుటకు అల్లాహ్ తఆలా త్వరగా తగిన ఏర్పాట్లు చేయుగాక!

జుమా తర్వాత నేను కొన్ని పరోక్ష అంత్యక్రియ ప్రార్థనలు చదివిస్తాను. మొదటి ప్రస్తావన కమాండర్ చౌధ్రి ముహమ్మద్ అస్లమ్ కెనడా గారిది. 2 నవంబర్ 2020వ తేదీన మృతి చెందారు. రెండవ జనాజ గౌ॥ షాహీనా ఖమర్ గారు భర్త ఖమర్ అహ్మద్ షఫీఖ్ నజారత్ ఉల్యా డ్రైవర్ గారిది. ఈ షాహీనా ఖమర్ గారి కుమారులు అజీజ్ సమర్ అహ్మద్ ఖమర్ గారు 12 నవంబర్ 2020వ తేదీన మధ్యాహ్నము ఒకటింబావుకు రోడ్డు ఏక్సిడెంట్‌లో మృతి చెందారు. గౌ॥ సయీదహ్ అఫ్జల్ ఖోఖర్ భర్త ముహమ్మద్ అఫ్జల్ ఖోఖర్ అమరులది. ఈమె అష్రఫ్ మహ్‌మూద్ ఖోఖర్ అమరుని తల్లి కూడ. వీరి భర్త కూడ అమరులైరి, కుమారుడు కూడ. వీరు 12 సెప్టెంబర్ 2020వ తేదీన కెనడాలో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 04 డిసంబర్ 2020, (04 ఫతహ్ 1399 హి.ష) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيمِ۔ مٰلِكِ يَوْمِ الدِّينِ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ۔

صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ۔

గత జుమా ప్రసంగంలో హజ్రత్ అలీ రజియల్లాహ్ తాలా అన్‌హును గూర్చి ప్రస్తావించాను. నేడు కూడ వారిని గూర్చియే ప్రస్తావించెదను. హజ్రత్ అలీరజి సోదరత్వం విషయంలో ఒక కథనము ఇలా గలదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ రజిను రెండు సార్లు తమ సోదరుడిగా ప్రకటించుకున్నారు. మొదటి సారి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాలో ఉన్నటువంటి ముహాజిర్ల మధ్య సోదరత్వంను ఏర్పర్చినారు. రెండవసారి మదీనాకు ప్రస్థానం చేసిన తరువాత హుజూర్ (స) ముహాజిర్లు మరియు అన్సార్‌ల మధ్య సోదరత్వంను ఏర్పర్చినారు. రెండు సార్లు హుజూర్ (స) హజ్రత్ అలీ రజితో ఈ విధముగా అన్నారు: అంత అఖీ ఫిద్దునియాం వల్ ఆ ఖిరతి. నీవు ఈ ప్రపంచంలో మరియు పరలోకంలో నాకు సోదరుడివి.

(ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ లి ఇబ్నే అసీర్ సంపుటి, పుట 88, ప్రస్తావన అలీ బినఎ అబూ తాలిబ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2016).

మరొక కథనము మేరకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ రజి మరియు హజ్రత్ సుహైల్ బిన్ హునైఫ్ రజి మధ్యలో సోదరత్వంను ఏర్పర్చినారు. ( అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 16, బాబ్ అలీ బిన్ అబూ తాలిబ్, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2017)

ఈ సోదరత్వంలు ఎప్పుడెప్పుడు ఏర్పాటు చేయబడ్డాయి అనే విషయంను గూర్చి చరిత్రలో ఈ విధముగా గలదు. రెండు సార్లు సోదరత్వంను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే బుఖారికి చెందిన విశ్లేషణలో అల్లామా ఖిస్తలాని ఈ విధముగా పేర్కొన్నారు. రెండు సార్లు సోదరత్వంను ఏర్పాటు చేయడం జరిగింది. మొదటిసారి ప్రస్థానం కంటే ముందుగా మక్కాలోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూ బకర్ రజి మరియు హజ్రత్ ఉమర్ రజిల మధ్య, హజ్రత్ ఉస్మాన్ మరియు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి మధ్య, హజ్రత్ జుబైర్ రజి మరియు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ రజి మధ్య, హజ్రత్ అలీ రజి మరియు తమ మధ్య సోదరత్వంను ఏర్పర్చినారు. తరువాత కాలంలో హుజూర్ (స) మదీనాకు ప్రస్థానం చేసినప్పుడు ముహాజిర్లు మరియు అన్సార్‌ల మధ్య హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజిగృహములో సోదరత్వంను కుదుర్చినారు. ఇబ్నే సఅద్ రజి ఈ విధముగా ఉల్లేఖించారు: హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వంద మంది అనుచరుల మధ్య సోదరత్వంను ఏర్పర్చినారు. అనగా 50 మంది ముహాజిర్లు, 50 మంది అన్సారులు. (ఇర్షాదుస్సారి షరహ్ సహి బుఖారి, సంపుటి 8, పుట 410-411, హదీస్ సంఖ్య 3937, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1996).

హత్రజ్ అలీ రజి బదర్ యుద్ధంతో పాటు అన్ని యుద్ధాలలో తబూక్ యుద్ధం మినహా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొన్నారు. తబూక్ యుద్ధ సమయంలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీరజిను ప్రవక్త కుంటుంబ సభ్యుల రక్షణ కొరకు మదీనాలోనే కాపాలగా నియమించారు. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ లి

ఇబ్నే అసీర్, సంపుటి 4, పుట 92, అలీ బిన్ అబూ తాలిబ్, దారుల్ ఫికర్ లిత్తబాఅత్ వన్నషర్ తవాజిఉ బెహ్రూత్ 2003).

హజ్రత్ సఅల బిన్ అబూ మాలిక్ రజి ఈ విధముగా ఉల్లేఖించారు: హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతినిధిగా ప్రతి యుద్ధంలో పతాకమును చేత పట్టుకునేవారు. కాని యుద్ధం ప్రారంభం కాగానే ఆ పతాకంను హజ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ రజి పట్టుకునే వారు. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ లి ఇబ్నే అసీర్, సంపుటి 4, పుట 93, అలీ బిన్ అబూ తాలిబ్, దారుల్ ఫికర్ లిత్తబాఅత్ వన్నషర్ తవాజిఉ బెహ్రూత్ 2003).

హిజ్రి రెండవ సంవత్సరము జమాదిఉల్ ఊలాలో ఉషైరహ్ యుద్ధం జరిగింది. తారీఖ్ మరియు చారిత్ర పుస్తకాలలో ఈ యుద్ధం పేరు ఉషైరహ్ అని కాకుండా, జుల్ ఉషైరహ్, జాతుల్ ఉషైరహ్ మరియు ఉషైరహ్ అని కూడ పేర్కొనడం జరుగుతుంది. ఉషైరహ్ ఒక కోట పేరు. ఆ కోట హిజాజ్ ప్రాంతంలో యన్‌బుఉ మరియు జుల్ మర్రత్‌ల మధ్య గలదు. ఈ యుద్ధంను గూర్చి వివరణగా హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి గారు ఈ విధముగా పేర్కొన్నారు:హిజ్రి 2వ సంవత్సరము, జమాదిఉల్ ఊలాలో మక్కా ఖురైష్‌ల ఎత్తుగడల గూర్చి తెలుసుకొని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కొంత మంది ముహాజిర్లతో కలసి మదీనా నుండి బయటికి వచ్చారు. ఆ సమయంలో హుజూర్ (స) తమకు పాలు త్రాగించిన తల్లి వరుస సోదరుడైన అబూ సల్మా బిన్ అబ్దుల్ అసద్ రజిను అమీర్‌గా నియమించారు. ఆ యుద్ధంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పలుచోట్ల పరిశీలనలు చేస్తూ చివరికి సముద్రపు అంచున ఉన్నటు వంటి యన్‌బుఉ మరియు ఉషైరహ్ ప్రాంతాలకు చేరుకున్నారు. అక్కడ ఖురైష్‌లతో యుద్ధం జరుగలేదు. కాని ఆ ప్రయాణంలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం బనూ ముద్‌లిజ్ తెగవారితో ఒక ఒప్పందం చేసుకొని తిరిగి మదీనాకు చేరుకున్నారు. (సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) రచయిత: హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు, ఎం.ఏ పుట 329) (లుఘతుల్ హదీస్ సంపుటి 3, పుట 110-111, ఉషైరహ్ పదానికి అర్థం)( సీరత్ హల్బియా, సంపుటి 2, పుట 175, ముఘాజియా (స) ఘజ్వతు ఉ షైరహ్, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002) (అద్దలాయిలు నబువ్వత లిల్‌బెహఖి, సంపుటి 5, పుట 460, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రత్ 1988).

హజ్రత్ అలీ రజికూడ ఆ యుద్ధంలో పాల్గొన్నారు. ఈ విషయమును గూర్చి మస్నద్ అహ్మద్ బిన్ హంబల్‌లో ఈ కథనము గలదు. హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ రజి ఈ విధముగా ఉల్లేఖించారు: జాతుల్ ఉషైరహ్ యుద్ధంలో హజ్రత్ అలీ రజి మరియు నేను ఇరువురం కలిసి ప్రయాణం చేశాము. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడికి చేరుకున్న తరువాత విశ్రాంతి తీసుకున్నారు. ఆ సమయంలో మేము బనూ మద్‌లజ్ ప్రజలు అక్కడి ఖర్జూర తోటలో ఒక చెలిమ వద్ద పని చేయుచుండగా చూశాము. అప్పుడు హజ్రత్ అలీ రజి నాతో ఈ విధముగా అన్నారు: ఓ అబూ యఖ్జాన్ మనము వారి వద్దకు వెళ్ళి వారు ఏం చేస్తున్నారో చూద్దామా? నీ అభిప్రాయమేమిటి? అని అడిగారు. కావున మేము అక్కడికి చేరుకొని వారు చేస్తున్న పనిని కొద్ది సేపు చూశాము. ఆ తరువాత మాకు నిద్ర రావడంతో మేము ఖర్జూరతోటలోనే మరోచోట మట్టిని చదునుగా చేసి పడుకున్నాము. దేవుని ప్రమాణం! మమ్ములను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాకుండా మరెవరు మేల్కొపలేదు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మమ్ములను తమ పాదపు అంచులతో మేలుకొలుపారు. అప్పటికి మా శరీరాలకు మట్టి అంటుకొని ఉన్నది. ఆ రోజు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ రజి శరీరంపై మట్టిని చూసి ఓ అబూ తురాబ్! అని పిలిచారు. అబూ తురాబ్ కథనమును గురించి గత జుమా ప్రసంగంలో కూడ ప్రస్తావించడం జరిగింది. మస్జిద్‌లో పడుకున్నప్పుడు మట్టి అంటినది. ఆ మట్టిని చూసి హుజూర్ (స) ఓ అబూ తురాబ్! ఓ అబూ తురాబ్! అని పిలిచారు. అప్పటి నుండి వారికి ఈ పేరు పడింది. బహుశా అప్పటి నుండి వారిని ఆపేరుతోనే పిలువ సాగారు. తరువాత కూడ ఈ విధముగానే పిలువ వచ్చును. గతంలో కూడ ఈ ఘటన గూర్చి చెప్పుకోవడం జరిగింది. మొత్తానికి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. మీకు ఇద్దరు దురదృష్టవంతులను గూర్చి చెప్పనా? అని అడుగగా, అందుకు మేము ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పండి అని సమాధానం ఇచ్చాము. హుజూర్ (స) ఇలా తెల్పినారు: మొదటి వ్యక్తి సమూద్ జాతికి చెందిన ఉహైమిర్, అతడు సాలిహ్ అలైహిస్సలాం ఒంటే కాళ్ళను కోసినాడు. రెండవ వ్యక్తి ఓ అలీ! నీ తలపై దాడి చేయువాడు, అప్పుడు నీ గడ్డం నీ రక్తంతో తడుస్తుంది అని తెలిపారు. (మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 6, పుట 261, ముసన్నిద్ అమ్మార్ బిన్ యాసిర్ హదీస్ 18511, ఆలిముల్ కుతుబ్ ప్రచురణ లిత్తబాఅత్ వన్నషర్ అత్తౌజిఉ బెహ్రూత్ 1998).

హజ్రి రెండవ సంవత్సరము జమాదిఉల్ ఆఖిర్‌లో మొదటి బదర్ యుద్ధం మరియు సఫ్వాన్ యుద్ధాలు జరిగాయి. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ ఆ యుద్ధాలను గూర్చి ఈ విధముగా వివరముగా వ్రాసారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉషైరహ్ యుద్ధం నుండి మదీనాకు చేరుకొని ఇంకా 10 రోజులు గడవక ముందే మక్కా నాయకులు కుర్జ్ బిన్ జాబిర్ ఫిహ్రి అనే వ్యక్తి ఖురైష్‌ల ఒక చిన్న సైన్యాన్ని తీసుకొని ఎంతో తెలివిగా, మదీనాకు మూడు మైళ్ళ దూరంలో ఉన్నటు వంటి కంచెపై అకస్మత్తుగా దాడి చేసి ముసల్మానుల ఒంటెలను దొంగిలించుకొని పోయాడు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు విషయం తెలియగానే వెంటనే జైద్ బిన్ హారిస రజిను అమీర్‌గా నియమించి, ముహాజిర్ల ఒక సైన్యాన్ని తమ వెంట తీసుకొని వారిని వెంబడించుటకు బయలు దేరారు. బదర్‌కు సమీపంలో ఉన్నటు వంటి సఫ్వాన్ ప్రాంతం వరకు వారిని వెంబడించారు, కాని వారు తప్పించుకొని పారిపోయారు. ఈ యుద్ధాన్ని మొదటి బదర్ యుద్ధం అని కూడ అంటారు. (సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు రజి. ఎం. ఏ పుట 330)

ఈ యుద్ధ సమయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ రజికు తెల్లటి పతాకమును అందించారు. (అత్తభ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 2, పుట 253, అదదే ముఘాజి రసూలుల్లాహ్ వ సరాయ, ప్రచురణ దారుల్ అహ్యాయా అత్తూరాస్ బెహ్రూత్ లిబ్నాన్ 1996)

హిజ్రి 2వ సంవత్సరము అనగా మార్చి 623 వ సం॥లో బదర్ యుద్ధం జరిగింది. ఆ యుద్ధంను గూర్చి, హజ్రత్ అలీరజిను గూర్చి ఈ విధముగా పేర్కొనడం జరిగింది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ రజి , హజ్రత్ జుబైర్ రజి, హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి, హజ్రత్ బస్‌బస్ బిన్ అమర్ రజిలను అన్యారాధుల సమాచారంను సేకరించుటకు బదర్ వద్ద ఉన్నటు వంటి చెలిమ వద్దకు పంపినారు. వారు అక్కడ ఖురైష్‌లు తమ జంతువులకు నీళ్ళు త్రాగించు చుండగా చూశారు. ఆపై ఆ అవిశ్వాసుల బృందాన్ని పట్టుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు తీసుకవచ్చారు. (అత్తభ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 2, పుట 256, ఘజ్వయే బదర్, ప్రచురణ దారుల్ అహయా అత్తూరాసుల్ అరబి బెహ్రూత్ లిబ్నాన్ 1996)(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి పుట 349)

బదర్ యుద్ధం ప్రారంభమవుటకు ముందు ఇరువైపుల గల సైన్యాలు ఎదురెదురుగా నిలబడినప్పుడు అందరి కంటే ముందుగా రబీఅ కుమారులైన షోఅబ, ఉత్బా మరియు వలీద్ బిన్ ఉత్బా ముందుకు వచ్చి కుస్తి పోటికి పిలిచారు. అందుకు బనూ హారిస్ తెగకు చెందిన అన్సార్‌లలో ముఆజ్ మరియు ముఅవ్విజ్ ఆఫ్రా కుమారుడైన ఔఫ్‌లు ఆ పోటిలో పాల్గొనుటకు వారంతట వారే ముందుకు వచ్చారు. కాని ముసల్మానులు మరియు ముష్రిమేతరుల మధ్య జరుగుతున్న మొదటి పోటిలో అన్సార్‌లు పాల్గొనడం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఇష్టం లేకుండెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి పిన్నాన్న కుమారులు మరియు వారి జాతికి చెందిన వారి ద్వారా వైభవం బహిర్గతం కావాలని ఆశించసాగారు. కావున హుజూర్ (స) ఆదేశాలు జారి చేయగా అన్సార్‌లు వారి వారి క్రమంలోకి వెళ్ళిపోయారు. హుజూర్ (స) వారి కొరకు దుఆలు చేశారు. ఆ తరువాత అన్యారాధులు ఈ విధముగా అన్నారు: ఓ ముహమ్మద్! మాతో పోటి పడుటకు మా జాతికి చెందిన వారిలో నుండి మాకు సమానులైన వారిని పంపించుము అని కోరారు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఓ హాషం కుమారులారా! లేవండి, ఏ సత్యం కొరకు అల్లాహ్ తాలా మీ కొరకు ప్రవక్తను అవతరింపజేశాడో ఆ సత్యం కొరకు పోరాడండి. నిజానికి మీ శత్రువులు అసత్యంతో దేవుని తేజస్సును అంతమొందించుట కోసం వచ్చారు అని పిలుపు

నిచ్చారు. ఫలితముగా అబ్దుల్ ముత్తలిబ్ కుమారుడైన హజ్రత్ హంజా రజి, అబూ తాలిబ్ కుమారుడైన హజ్రత్ అలీ రజి, హారిస్ కుమారుడైన హజ్రత్ ఉబైదహ్ రజిలు నిలబడ్డారు. ఆపై వారు ముందుకు అడుగులు వేస్తుండగా వారితో ఉత్బా మేము మిమ్ములను గుర్తుపట్టడం కోసం ఏమైన గుర్తులు చెప్పండి అని అన్నాడు. వారు కవచాలను ధరించి ఉన్నారు కావున వారి ముఖాలను అన్యారాధులు గుర్తుపట్టలేక పోయారు. అప్పుడు హజ్రత్ హంజా రజి నేను అబ్దుల్ ముత్తలిబ్ కుమారుడైన హంజాను, అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సింహాన్ని అని పరిచయం చేసుకున్నాడు. అప్పుడు ఉత్బా, ఇది మంచి పోటి! నేను కూడ హలీఫుల సంహాన్ని, కాని నీతో ఉన్న ఆ ఇద్దరు వ్యక్తులు ఎవరు? అని ప్రశ్నించాడు. అందుకు హజ్రత్ హంజా రజి వారిలో ఒకరు అబూ తాలిబ్ కుమారుడైన హజ్రత్ అలీ రజి, మరొకరు హారిస్ కుమారుడైన హజ్రత్ ఉబైదహ్ రజి అని సమాధానం ఇచ్చాడు. అప్పుడు ఉత్బా వారు ఇద్దరు కూడ మంచి పోటి దారులే అని అంటూ అతడు తన కుమారుడిని అనగా ఉత్బా తన కుమారుడైన వలీద్‌తో పోటికి వెళ్ళుము అని ఆదేశించాడు. అలా వలీద్ మరియు హజ్రత్ అలీ రజిలు పోటాపోటి పడ్డారు. వారి ఇరువురు ఖడ్గాలతో పోరాడసాగారు. హజ్రత్ అలీ రజి వలీద్‌ను హతమార్చెను. ఆ తరువాత ఉత్బా పోటికి తలపడెను. అతనికి పోటిగా హజ్రత్ హంజా రజి వెళ్ళినాడు. అలా ఇరువురు ఖడ్గాలతో పోరాటం చేశారు. చివరికి హజ్రత్ హంజా రజి ఉత్బాను హతమార్చాడు. మరల షుఅబ పోటికి తలపడెను. అతనికి పోటిగా హజ్రత్ ఉబైదహ్ బిన్ హారిస్ రజి పాల్గొన్నాడు. అప్పటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులలో వారే అందరి కంటే వృద్ధులు. షుఅబ తన ఖడ్గముతో హజ్రత్ ఉబైదహ్ రజి కాలుపై దాడి చేయగా, వారి కాలు అడుగు భాగం చీలి మాంసానికి తగిలింది. వెంటనే హజ్రత్ అలీ రజి మరియు హజ్రత్ హంజా రజి ఇరువురు షుఅబపై దాడి చేసి అతనిని హతమార్చారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 2, పుట 257, ఘజ్వా బదర్, ప్రచురణ దారుల్ కుతుబుల్ అహాయ ఉత్తరాసుల్ అరబి బెహ్‌రూత్ లిబ్నాన్ 1996).

ఈ కథనమును ప్రస్తావించి రెండు సంవత్సరాలు అవుతుంది. గతంలో కూడ ప్రస్తావించాను, కాని ఇప్పుడు కూడ కొంత మేరకు ప్రస్తావించెదను. మరొక కథనము ఈ విధముగా గలదు. హజ్రత్ అలీ రజి ఆ కథనమును ఉల్లేఖించారు: ఉత్బా బిన్ రబిఅ మరియు అతని కుమారుడు మరియు అతని సోదరుడు పోటి కొరకు ముందుకు వచ్చారు. ఆపై మాతో పోటి పడుటకు ఎవరు వచ్చెదరు? అని పిలిచెను. అందుకు అన్సార్‌కు తెగకు చెందిన అనేక మంది నవయువకులు ముందకు వచ్చారు. అప్పుడు ఉత్బా మీరు ఎవరు? అని అడిగెను. అందుకు వారు మేము అన్సార్ తెగకు చెందినవారము అని సమాధానం ఇచ్చారు. అప్పుడు ఉత్బా మాకు మీతో ఎలాంటి సమస్యలు లేవు. మేము కేవలం మా పిన్నాన్న కుమారుడితోనే యుద్ధం చేయాలని సంకల్పించు కున్నాము అని వారికి తెలిపెను. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఓ హంజా! సిద్ధం కమ్ము, ఓ అలీ! నిలబడుము, ఓ ఉబైదహ్ బిన్ హారిస్! ముందకు రమ్ము అని ఆదేశించారు. హంజా ఉత్బా వైపు ముందుకు వెళ్ళెను. అలీ షుఅబ వైపు వెళ్ళెను. ఉబైదహ్ మరియు వలీద్‌ల మధ్య పోటి జరిగినది. వీరు ఇరువురు పరస్పరం గాయపర్చుకున్నారు. అప్పుడు మేము వలీద్ వైపు వచ్చాము. వలీద్‌ను హతమార్చి, ఉబైదహ్‌ను మేము రణరంగం నుండి తీసుకవెళ్ళాము. (సునన్ అబూ దావూద్, కితాబుల్ జిహాద్, బాబ్ ఫిల్ ముబారిజ్, హదీస్ 2665).

హజ్రత్ అలీ రజియల్లాహు తాలా అన్‌హు బదర్ యుద్ధంను గూర్చి ఈ విధముగా ఉల్లేఖించారు: ఆ యుద్ధంలో ముసల్మానుల కంటే అవిశ్వాసుల సంఖ్య ఎన్నో రెట్లు ఎక్కువగా ఉన్నది. రాత్రియంతయు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దేవుని సన్నిధిలో ఎక్కి ఎక్కి పడుతూ, బాధతాప్త హృదయంతో దుఆలు చేశారు. యుద్ధంలో అవిశ్వాసుల సైన్యం మా సమీపంనకు వచ్చినప్పుడు మేము వారి ముందు వరస క్రమంలో నిలబడ్డాము. ఆ సమయంలో మా దృష్టి ఎర్రని ఒంటెపై ఉన్నటువంటి వ్యక్తిపై పడింది, ప్రజల మధ్యలో వారి ఒంటె ప్రయాణిస్తున్నది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: ఓ అలీ రజి !, ఓ హంజా రజి! అవిశ్వాసులకు సమీపంలో ఉన్న వ్యక్తులలో ఎవరినైన పిలిచి ఆ ఎర్రని ఒంటెపై ఉన్న వ్యక్తి ఎవరు? అతడు ఏమి అంటున్నాడు? అడిగి తెలుసుకొనుము అని ఆదేశించారు. ఆపై మరల ఇలా అన్నారు: ఒకవేళ వారికి మంచి చెడులు చెప్పేవారు ఎవరైన ఉన్నచో అతడు కేవలం ఆ ఎర్రని ఒంటెపై కూర్చున్న వ్యక్తియే అని తెలిపారు. అంతలోనే హజ్రత్ హంజా రజియల్లాహు ముందుకు వచ్చి అతడు ఉత్బా బిన్ రబిఅ అని అతడు ముసల్మానులతో యుద్ధం చేయకూడదని వారికి నచ్చజెప్పుచున్నాడు అని తెలిపారు. కాని అబూ జహల్ అతనిని నీవు ఒక పిరికి పందవు, యుద్ధం చేయుటకు భయపడుతావు అని అంటున్నాడు అని తెలిపారు. అందుకు ఉత్బా ఉత్సాహంతో "ఈ రోజు ఎవరు పిరికి పందో చూద్దాం " అని అన్నాడు. (మస్నద్ అహ్మద్ , సంపుటి 1, పుట 338-339, హదీస్ సంఖ్య 948, అలీ బిన్ అబూ తాలిబ్, ప్రచురణ ఆలిముల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1998).

మొత్తానికి అతడు యుద్ధంలో పాల్గొన్నాడు.

హజ్రత్ అలీ మరల ఇలా ఉల్లేఖించాడు: బదర్ యుద్ధం రోజున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నా గురించి, హజ్రత్ అబూ బకర్ గురించి ఈ విధముగా అన్నారు: మీ ఇరువురిలో ఒకరి కుడివైపు జిబ్రాయీల్ మరొకరి కుడి వైపు హజ్రత్ మీకాయిల్‌లు ఉన్నారు. మరియు హజ్రత్ ఇస్రాఫీల్ గొప్ప దేవదూత, ఆ దూత కేవలం యుద్ధ సమయంలోనే ప్రత్యక్షమై వరుసల మధ్యలో ఉంటాడు. (అల్ ముస్తద్రిక్ అలా సహియయిన్ సంపుటి 3, పుట 345, కితాబ్ మఅరుఫతుస్సహాబ, హదీస్ సంఖ్య 4711, ప్రచురణ దారుల్ ఫికర్ లిబ్నాన్ 2002)

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి బదర్ యుద్ధంను గూర్చి ఈ విధముగా వ్రాసారు: హజ్రత్ అలీ రజి ఇలా తెలిపారు: మేము యుద్ధం చేస్తున్న సమయంలో మాకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎలా ఉన్నారో అనే చింతన కలిగేది. వెంటనే నేను వారి గుడారం వైపు వెళ్ళి చూడగా వారు సజ్దాలో రోదిస్తూనే కనిపించేవారు. వారి నోటి ద్వారా వెలువడుచున్న దుఆల పదాలను నేను విన్నాను. యా హయ్యూ యా ఖయ్యూమ్, యా హయ్యూ, యా ఖయ్యూమ్. ఓనా దేవుడా, సజీవ దేవుడా!, ఓనా దేవుడా, జీవితాన్ని అనుగ్రహించు దేవుడా! హుజూర్ (స) స్థితిని చూసి హజ్రత్ అబూబకర్ రజి తీవ్ర ఆవేదనకు గురయ్యేవారు. కొన్ని సందర్భాలలో సహనంను చంపుకొని ఓ రసూలుల్లాహ్! నా తల్లిదండ్రులు మీకు అంకితమైపోవుదురు గాకా!, మీరు భయపడకండి, అల్లాహ్ మీతో చేసిన వాగ్దానాలను తప్పకుండా నెరవేర్చుతాడు అని ధైర్యాన్నిచ్చేవారు. అయినా కూడ హుజూర్ (స) "అల్లాహ్ తాలా వాగ్దానాలు కూడ షరతులతో కూడి ఉంటాయి అనే భయాన్ని కల్గి ఉంటూ" అదే పనిగా దుఆలు చేసేవారు. (సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) రచయిత హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు రజి. పుట 361).

హిజ్రి 2వ సంవత్సరము హజ్రత్ ఫాతిమా రజితో హజ్రత్ అలీ రజి వివాహం జరిగింది. హజ్రత్ అలీ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని హజ్రత్ ఫాతిమా రజితో వివాహం జరిపించమని విన్నవించుకున్నారు. ఆ విన్నపాన్ని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో ఇష్టముగా స్వీకరించారు. హజ్రత్ అనస్ రజి ఈ విధముగా ఉల్లేఖించారు: హజ్రత్ అబూబకర్ రజి మరియు హజ్రత్ ఉమర్ రజి ఇరువురు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని హజ్రత్ ఫాతిమా రజితో వివాహం జరిపించమని వేడుకున్నారు. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మౌనంగానే ఉండిపోయారు. వారికి ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. హజ్రత్ అలీ రజి ఇలా ఉల్లేఖించారు: నేను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని మీరు హజ్రత్ ఫాతిమా రజి వివాహం నాతో జరిపించగలరా? అని విన్నవించుకున్నాను. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం నీ వద్ద మెహర్ చెల్లించుటకు ఏమైన ఉన్నదా? అని ప్రశ్నించారు. అందుకు నేను నా గుర్రం, నా కవచం మాత్రమే ఉన్నాయి అని సమాధానం ఇచ్చాను. అప్పుడు హుజూర్ (స) ఇలా అన్నారు. గుర్రం నీకు అవసరం ఉంటుంది. కావున నీ కవచంను విక్రయించుము అని ఆదేశించారు. అందుకు హజ్రత్ అలీ రజి ఆ కవచంను విక్రయించి నాలుగు వందల ఎనబై దిర్హముల నగదును మెహర్ కోసం సిద్ధం చేసుకున్నారు. ప్రజలు సహజంగా పెళ్ళి కొడుకుతో ముందు నీవు మెహర్ ఒప్పుకొనుము, ఇచ్చెటప్పుడు చూద్దం అని అంటూ ఉంటారు. కాని ఒక కథనములో ఈ విధముగా గలదు: మెహర్ చెల్లించుటకు ముందుగా ఏర్పాట్లు చేసుకొనుము అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సూచించారు. దీని అర్థమేమనగా, మెహర్‌ను

వెంటనే చెల్లించాలి, అంతేగాని ఆలస్యం చేయకూడదు. మేము కలసి మెలసి సంతోషముగా ఉంటున్నాము అయినా కూడ మహిళలు మెహర్‌ను అడుగుచున్నారు అని కొందరు నాకు లేఖలు వ్రాస్తుంటారు. అడిగారు అని వ్రాస్తారు. వాస్తవానికి ఇది మహిళల హక్కు, కావున వెంటనే దానిని చెల్లించాలి. మెహర్ చెల్లించకపోవడం వలన గొడవలు జరుగుతుంటాయి. చివరికి విడాకుల సమయంలో నైన చెల్లించవలసి ఉంటుంది. వాస్తవానికి విడాకులతో, సహజీవనంతో ఈ మెహర్‌కు ఎలాంటి సంబంధం లేదు.

మొత్తానికి మరొక కథనములో ఈ విధముగా గలదు: హజ్రత్ అలీ రజి తన కవచంను హజ్రత్ ఉస్మాన్ రజికు విక్రయించగా, హజ్రత్ ఉస్మాన్ రజి ఆ కవచం ధరను చెల్లించారు, ఆ తరువాత ఆ కవచాన్ని కూడ తిరిగి ఇచ్చివేశారు. హజ్రత్ అలీ రజి ఇలా తెలిపారు: నేను ఆ నగదును తీసుకవచ్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అప్పగించాను. వాటిలో నుండి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పిడికెడు నాణాలను తీసుకొని బిలాల్‌కు ఇస్తూ ఇతర్ తీసుకరమ్మని ఆదేశించారు. మరి కొన్ని నాణాలను మరి కొంత మందికి ఇస్తూ హజ్రత్ ఫాతిమా రజి కొరకు కానుకలను సిద్ధము చేయండి అని ఆదేశించారు. ఆ విధముగా హజ్రత్ ఫాతిమా రజి కొరకు ఒక మంచం, తోలుతో చేసిన ఒక దిండు, ఆ దిండులో ఖర్జూరపు పీసు నిండి యున్నది. మొ॥నవి సిద్ధం చేశారు. మరొక కథనములో ఈ విధముగా గలదు: హజ్రత్ అలీ రజితో ఈ సంబంధమును కుదుర్చుతున్నప్పుడు హుజూర్ (స) ఇలా అన్నారు. నా దేవుడు ఇలానే వ్యవహరించుము అని నన్ను ఆదేశించాడు అని తెలిపారు.

అప్పగింతల సమయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ రజితో ఇలా అన్నారు: ఫాతీమా రజి నీ వద్దకు వచ్చిన తరువాత నేను వచ్చేంత వరకు నీవు ఏమి మాట్లాడకూడదు. కావున హజ్రత్ ఫాతిమా రజి హజ్రత్ ఉమ్మే అయిమన్ రజితో పాటు వచ్చి ఇంట్లో ఒక మూలకు కూర్చున్నారు. నేను కూడ మరొక మూలకు కూర్చున్నాను. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వచ్చి ఇలా అన్నారు: నా సోదరుడు ఇక్కడే ఉన్నాడా? అని అడిగారు. అందుకు ఉమ్మే అయిమన్ రజి వీరు మీ సోదరుడా!, వీరికి మీ కూతురును ఇచ్చి వివాహం చేశారా? అని అడిగారు. అందుకు హుజూర్ (స) అవును అని సమాధానం ఇచ్చి ఇంట్లోకి వెళ్ళారు. ఎందుకనగా ఈ విధముగా వివాహం జరుగవచ్చును. ఎందుకనగా సొంత తమ్ముడు కాదు కాదా!. ఆపై హజ్రత్ ఫాతిమా రజితో మంచి నీళ్ళు తీసుక రమ్మన్నారు. వారు లేచారు, ఇంట్లో నీళ్ళు ఉన్నాయి. కావున వారు ఒక గిన్నేలో నీళ్ళు తీసుకొచ్చారు. హుజూర్ (స) ఆ నీటిని తీసుకొని అందులో పుక్కిలించారు. ఆ తరువాత హజ్రత్ ఫాతిమా రజిను ముందుకు రమ్మని కోరగా, వారు ముందుకు వచ్చారు. హుజూర్ (స) వారిపై వారి తలపై ఆ నీటిని చల్లారు. ఆపై ఇలా దుఆ చేశారు: అల్లాహుమ్మ ఇన్ని ఉయిజుహా బిక వ జుర్రియతహా మినష్షైతాన్ నిర్రజీం. ఓ అల్లాహ్! వీరిని వీరి సంతానాన్ని దూషించబడిన షైతాన్ నుండి నీ రక్షణలోకి చేర్చుతున్నాను. ఆపై హుజూర్ (స) మరోవైపు తిరుగమని వారిని ఆదేశించగా వారు వెనుకకు తిరిగారు. అప్పుడు హుజూర్ (స) ఆ నీటిని వారి రెండు భుజాల మధ్యలో చల్లారు. మరల హజ్రత్ అలీ రజితో కూడ ఈ విధముగానే చేశారు. ఆ తరువాత హజ్రత్ అలీ రజితో హుజూర్ (స) అల్లాహ్ పేరుతో, అతని శుభములతో నీవు నీ భార్య వద్దకు వెళ్ళుము అని తెలిపారు.

అదే విధముగా హజ్రత్ అలీ రజి మరొక కథనమును ఈ విధముగా తెలిపారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక పాత్రలో వజూ చేసుకున్నారు. ఆ నీటిని హజ్రత్ అలీ మరియు హజ్రత్ ఫాతిమాలపై చల్లినారు. ఆపై ఈ విధముగా దుఆ చేశారు: అల్లాహుమ్మా బారిక్ ఫీహిమా వ బారిక్ లహుమా ఫి షమ్‌లిహిమా ఓ అల్లాహ్ ! ఈ ఇరువురికి శుభములను కల్పించుము. వీరు ఇరువురు కలుసుకొనుటలో కూడ శుభములను కల్పించుము.

హజ్రత్ ఆయిషా రజి మరియు హజ్రత్ ఉమ్మే సల్మా రజి ఇరువురు ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఫాతిమా రజిను అప్పగింతలకు సిద్ధం చేయమని మమ్ములను ఆదేశించారు. అలా మేము వారిని హజ్రత్ అలీ రజి వద్దకు తీసుకవెళ్ళాము. అలా మేము వారి ఇంటికి వెళ్ళాము. ఆపై వారి ఇంటిని మేము బతాహ్ పేరుగల మట్టితో ఇంటిని అలికాము. ఖర్జూరపు ఆకులతో రెండు మెత్తలు సిద్ధం చేశాము. మేమే వాటిని మా చేతులతో తయారు చేశాము. ఆ తరువాత వారు భుజించడానికి ఖర్జూరములు, త్రాగడానికి తియ్యని చల్లటి నీరును, వారు బట్టలు ఆరవేసుకోవడం కోసం ఒక కర్రను వారి గదిలో ఒక మూలకు పెట్టాము. ఆ కర్రకే నీళ్ళ సంచి వ్రేలాడదీశాము. మేము హజ్రత్ ఫాతిమా రజి కలసి బట్టలు ఆరవేసుకోవడానికి, నీళ్ళ తగిలించుకోవడం కసం కర్రలను గదిలో ఒక మూలకు నాటినాము. హజ్రత్ ఫాతిమా రజి వివాహం కంటే మంచి వివాహంను మేము అంతకు ముందు ఎన్నడు చూడలేదు. వలీమా విందు ఖర్జూరపండ్లు, జొన్న రొట్టెలు, పన్నీరు లతో కలపి చేసిన వంటకాలతో ఏర్పాటుచేయడం జరిగింది. ఆ వంటకాన్ని అరబిలో హైస్ అని అంటారు. హజ్రత్ అస్మా బిన్త్ అమీస్ ఇలా ఉల్లేఖించారు : ఆ కాలంలో వీరి వలీమా విందు కంటే గొప్ప విందు లేకుండెను. (షరఅ అల్లామా జర్కాని అలలన మవాహిబ్ లిద్దునియా, సంపుటి 2, పుట 357,367, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్, 1996)(సునన్ ఇబ్నే మాజా, కితాబుల్ నికా, బాబ్ వలీమా, హదీస్ 1911)(తారీఖే ఖమీస్, సంపుటి 2, పుట 77, ఫిల్ వఖా మినన అవ్వల్ హిజ్రత్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా వఫాతహు, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2009)(అత్తబ్ఖాతుల్ కుబ్రా, సంపుటి 8, పుట 19, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)( లుఘతుల్ హదీస్ సంపుటి 1, పుట 172, కితాబుల్ హాఅ).

హజ్రత్ ఫాతిమా రజి మరియు హజ్రత్ అలీ జిల వివాహ వివరణలను తెలియజేస్తూ సీరత్‌ఖాతమున్నబీయ్యీన్‌లో ఇలా పేర్కొనడం జరిగింది.

హజ్రత్ ఫాతిమా రజి హజ్రత్ ఖదీజా రజి కు జన్మించిన సంతానంలో అందరి కన్న చివరి సంతానం. కావున హుజూర్ (స) తమ సంతానంలో హజ్రత్ ఫాతిమా రజిను అందరి కంటే ఎక్కువ ప్రేమగా చూసుకునేవారు. పైగా వారికి ఉన్న విశిష్ట లక్షణాల కారణముగా ఇతరుల కంటే వారే ఎక్కువ ప్రేమకు అర్హురాలుగా చెప్పుకోవచ్చును. వారి వయస్సు సుమారు 15 సంవత్సరాలకు చేరుకుంది. నలువైపుల నుండి సంబంధాలు వస్తున్నాయి. అందరి కంటే ముందుగా హజ్రత్ ఫాతిమా రజిను వివాహం చేసుకోవడం కోసం హజ్రత్ అబూబకర్ రజి పెళ్లి ప్రస్తావన తీసుకవచ్చారు. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ విషయాన్ని దాటవేసారు. ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజి వివాహం కోసం విన్నవించుకోగా, హుజూర్ (స) వారిని కూడ దాటవేశారు. ఆ తరువాత ఆ ఇరువురు మహాత్ములు బహుశా హజ్రత్ అలీ రజితో వివాహం చేయుటకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భావిస్తున్నారని గ్రహించి వారు ఇరువురు హజ్రత్ అలీ రజితో నీవు వెళ్ళి వివాహం కొరకు సంబంధమును అడుగుము అని ప్రోత్సహించారు. హజ్రత్ అలీ రజి మనస్సులో ముందు నుండే కోరిక ఉన్నప్పటికి సిగ్గు వలన అడుగలేక పోయారు. కావున వారి ప్రోత్సాహంతో వెంటనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని వివాహం కొరకు విన్నవించు కున్నారు. మరోవైపు దైవవాణి ద్వారా హజ్రత్ పాతిమా రజి వివాహం హజ్రత్ అలీ రజితో జరిపించాలని సంకేతాలు వెలువడ్డాయి. ఈ క్రమంలో హజ్రత్ అలీ రజి విన్నవించుకోగా, అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విషయం కొరకు నాకు ముందుగానే దేవుని నుండి సంకేతాలు అందాయి అని తెలిపారు. ఆ తరువాత హజ్రత్ ఫాతిమా రజిను అడుగగా వారు సిగ్గుతో మౌనంగా ఉండిపోయారు. ఇది కూడ ఒక రకమైన ఇష్ట సూచకం. ఆ తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముహాజిర్లు మరియు అన్సార్‌లకు చెందిన ఒక సమూహాన్ని పిలిపించి హజ్రత్ అలీ రజి, హజ్రత్ ఫాతిమా రజిల నిఖా చేశారు. ఇది హిజ్రి 2వ సంవత్సరపు ప్రారంభములో గాని మధ్యలో గాని జరిగిన సంఘటన. ఆ తరువాత బదర్ యుద్ధం జరిగింది. బహుశా హిజ్రి 2వ సంవత్సరం జుల్ హజ్జా మాసంలో అప్పగింతలు చేశారు. ఆ సమయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ రజిని పిలిపించి నీ వద్ద మెహర్ కోసం ఏమైన ఉన్నదా? అని ప్రశ్నించారు.

ఈ తోటకు చెందిన కథనము వివాహం కంటే ముందు జరిగినటు వంటి కథనము. ఈ కథనమును గతంలో కూడ ప్రస్తావించడం జరిగింది. ఈ విషయాన్ని నేను ముందే చెప్పాను. మొత్తానికి హుజూర్ (స) హజ్రత్ అలీ రజిను నీ వద్ద మెహర్ కోసం ఏమైనా ఉన్నదా? అని అడిగారు. అందుకు హజ్రత్ అలీ రజి ఓ రసూలుల్లాహ్ నా వద్ద ఏమి లేదని సమాధానం ఇచ్చారు.

అందుకు హుజూర్ (స) బదర్ యుద్ధంలో నేను నీకు ఇచ్చినటు వంటి కవచం ఎక్కడ ఉన్నది అని ప్రశ్నించగా, హజ్రత్ అలీ రజి ఆ కవచం నా వద్దనే ఉన్నదని సమాధానం ఇచ్చారు. అప్పుడు హుజూర్(స)ఆ కవచంను తీసుకరమ్ము అని సూచించారు. అలా ఆ కవచాన్ని నాలుగు వందల ఎనభై దిర్హములకు విక్రయించారు. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ నగదుతో వివాహానికి కావలసిన ఏర్పాట్లు అన్ని చేశారు. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఫాతిమా రజి కొరకు ఇవ్వవలసిన కట్న కానుకలలో ఒక అంచు గల దుప్పటి, చర్మంతో చేసిన ఒక పరుపు, దానిలో ఖర్జూరపు ఆకులను నింపారు. ఒక నీళ్ళ సంచి ఇచ్చారు. మరొక కథనములో ఒక విసురు రాయిని కూడ ఇచ్చినట్లు గలదు. ఈ సామాగ్రిని సిద్ధం చేసిన తరువాత వారు ఉండడానికి ఇంటిని ఏర్పాటు చేయసాగారు. హజ్రత్ అలీ రజి అప్పటి వరకు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు మస్జిద్ ప్రక్కన ఉన్నటు వంటి ఒక గదిలో ఉండేవారు. కాని వివాహం తరువాత భార్య భర్తలు ఉండడానికి వారికి ఒక ప్రత్యేక గది ఉండాలి కదా. కావున ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ రజితో ఇక మీరు ఇద్దరు ఉండడానికి ఒక ప్రత్యేక ఇంటిని ఎక్కడైన అద్దెకు చూసుకొమ్మని సూచించారు. హజ్రత్ అలీ రజి తాత్కాలికముగా ఒక ఇంటిని అద్దెకు తీసుకున్నారు. ఆ తరువాత హజ్రత్ ఫాతిమా రజి అప్పగింతలు పూర్తి చేశారు. అప్పగింతలు పూర్తి అయిన రోజే ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ రజి ఇంటికి చేరుకున్నారు. కొద్దిగా నీళ్ళు తెప్పించి దుఆ చేశారు. ఆ తరువాత ఆ నీటిని హజ్రత్ ఫాతిమా రజి మరియు హజ్రత్ అలీ రజిల మీద చల్లుతూ ఈ దుఆ చేశారు. అల్లాహుమ్మ బారిక్ ఫీహిమా వ బారిక్ అలైహిమా వా బారిక్ లహుమా నస్‌లిహుమా అనగా ఓ మా అల్లాహ్! నీవు వీరి ఇరువురి కలయికను శుభప్రదము చేయుము. వారి వైవాహిక జీవితంలో కూడ శుభములను కల్పించుము. ఇతరులతో ఉండే అనుబంధాలలో కూడ శుభములను కల్పించుము. వారి సంతానంలో కూడ శుభములను కల్పించుము. ఆ తరువాత ఆ నూతన దంపతులను ఆ ఇంట్లోనే వదిలి వచ్చారు. ఆ తరువాత ఒక రోజు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఫాతిమా రజి ఇంటికి వెళ్ళారు. అప్పుడు హజ్రత్ ఫాతిమా రజి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో హారిసా బిన్ నుఅమాన్ వద్ద అధనపు ఇళ్ళు ఉన్నట్లు తెలిసింది, కావున మాకోసం వారి ఇళ్ళను చూడండి అని విన్నవించుకున్నారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇప్పటి వరకు మన కోసం అనేక ఇళ్ళను వదిలివేశారు. కావున ఇంకా వారిని ఇళ్ళు కావాలని అడుగుటకు నాకు సిగ్గు వేస్తుంది అని అన్నారు. ఏదో విధముగా ఈ విషయం హజ్రత్ హారిస రజికు తెలిసింది. వెంటనే వారు పరుగెత్తుకుంటూ వచ్చారు. ఆపై ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఈ విధముగా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్! నా ఆస్తిపాస్తులన్నియు మీకే అంకితం కదా! దేవుని ప్రమాణం! మీకు నచ్చిన వస్తువు నా వద్ద ఉండడం కన్న మీ వద్ద ఉన్నచో నేను ఎక్కువ ఆనందపడుతాను. అలా ఆ విధేయుడైన అనుచరుడు ఎంతో బ్రతిమాలి తన ఇంటికి ఖాళి చేసి హుజూర్ (స)కు అప్పగించగా, ఆ ఇంట్లో హజ్రత్ ఫాతిమా రజి, హజ్రత్ అలీ రజిలు ఉండసాగారు. (సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి పుట 455-456).

హజ్రత్ అలీ రజి హజ్రత్ ఫాతిమా రజిలు సాధారణముగా, పేదరికముగా జీవిస్తున్నప్పటికి ఇంకా పొదుపుగానే జీవించేవారు. ఈ క్రమంలోనే హదీస్‌లో ఒక కథనము ఇలా గలదు: హజ్రత్ అలీ రజి ఈ విధముగా విన్నవించుకున్నారు. హజ్రత్ ఫాతిమా రజి విసురురాయి విసురుతున్నప్పుడు తన చేతికి నొప్పి వస్తుందని బాధపడుతుండేవారు. ఆ రోజులలోనే ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు కొందరు ఖైదీలు వచ్చారు. హజ్రత్ ఫాతిమా రజి హుజూర్ (స)ను కలవడానికి వెళ్ళారు. కాని హుజూర్ (స) ఇంట్లో లేకుండెను. అప్పుడు వారు అనగా హజ్రత్ ఫాతిమా రజి హజ్రత్ ఆయిషా రజిను కలసి, తాము ఏ పని మీద వచ్చినారో ఆ విషయంను వారికి చెప్పి తిరిగి ఇంటికి వెళ్ళిపోయారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇంటికి వచ్చాకా, హజ్రత్ ఆయిషా రజి హజ్రత్ ఫాతిమా రజి వచ్చిన విషయాన్ని తెలియజేశారు. హజ్రత్ అలీ రజి మరల ఇలా తెలిపారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మేము పడుకునే సమయానికి మా ఇంటికి వచ్చారు. మేము హుజూర్ (స)ను చూసి బయటికి వస్తుండగా పర్వాలేదు అక్కడే కూర్చొండి అని అన్నారు. ఆ తరువాత హుజూర్ (స) మా మధ్యలో కూర్చున్నారు. ఆ సమయంలో వారి పాదాల చల్లదనాన్ని నేను నా యదలో గుర్తించసాగాను. ఆపై ఇలా అన్నారు. మీరు నా నుండి అడిగిన దాని కంటే గొప్ప విషయాన్ని నేను మీకు నేర్పించనా? అని తెలిపి, మీరు నిద్రించడానికి మంచంపై పడుకున్నప్పుడు 34 సార్లు అల్లాహ్ అక్బర్, 33 సార్లు సుబ్‌హానల్లాహ్, 33 సార్లు అల్ హందులిల్లాహ్‌లను పఠించండి, ఇవి మీకు ఒక సేవకుడి కన్న ఎంతో ఉత్తమమైనవి అని తెలిపారు.

హజ్రత్ అబూ హురైరహ్ రజి ఇలా ఉల్లేఖించారు: హజ్రత్ ఫాతిమా రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ఒక సేవకుడిని అడుగుటకు హుజూర్ స వద్దకు వెళ్ళారు. ఆపై తన పనిని గూర్చి వివరముగా తెల్పినారు. అందుకు హుజూర్ (స) నా వద్ద సేవకులు లేరు అని అన్నారు. అనగా హుజూర్ (స) వారికి సేవకుడిని ఇవ్వకూడదని భావించి ఇలాంటి పనులకు సేవకులను నేను మీకు ఇవ్వలేను అని చెప్పారు. నిజానికి ధర్మ సంపదలో హజ్రత్ అలీ రజికి కూడ భాగం ఉన్నది. కాని హుజూర్ (స)యే వారికి ఇవ్వలేదు. అపై నేను మీకు ఒక విషయాన్ని తెల్పుతాను, అది మీకు ఒక సేవకుడు లభించిన దానికంటే ఎంతో ఉత్తమము అని అన్నారు. అలా వారికి మీరు పడుకుంటున్నప్పుడు 33 సార్లు సుబ్‌హానల్లాహ్ 33 సార్లు అల్ హందులిల్లాహ్, 34 సార్లు అల్లాహు అక్బర్ పఠించండి అని తెలిపారు: ఇది సహీ ముస్లింకు చెందిన కథనము. (సహీ ముస్లిం, కితాబు జ్జికర్ వ ద్దుఆ వ త్తౌబతు...... బాబ్ తస్బీ అవ్వల్ న్నహారు వ ఇందన్నౌమ్, హదీస్ సంఖ్య 6915-6918)

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్రను తెల్పుచూ ఇలా అన్నారు: ఆ ఘటనను బుఖారి కథనమును ఆధారము చేసుకొని ఈ విధముగా తెలిపారు: ఆ కథనము ఇలా గలదు: అనగా హజ్రత్ ఫాతిమా రజియల్లాహు తాలా అన్‌హా విసురు రాయి విసరడం వలన వారికి ఇబ్బంధి కల్గుతుందని విన్నవించుకున్నారు. ఆ కాలంలోనే ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు కొందరు సేవకులు వచ్చారు. విషయం తెలుసుకొని హజ్రత్ ఫాతిమా రజి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చారు. కాని హుజూర్ (స) ఆ సమయంలో ఇంట్లో లేకుండిరి. కావున వారు వచ్చిన విషయం హజ్రత్ ఆయిషా రజికు తెల్పి వారు తిరిగి ఇంటికి వెళ్ళిపోయారు. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇంటికి తిరిగి వచ్చినప్పుడు హజ్రత్ ఫాతిమా రజి వచ్చిన విషయంను హజ్రత్ ఆయిషా రజి తెలిపారు. ఫలితముగా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మా ఇంటికి వచ్చారు, అప్పటికి మేము పడుకోవడానికి సిద్ధంగా ఉన్నాము. నేను హుజూర్ (స) రావడంను చూసి బయటికి రావడానికి ప్రయత్నించాను, కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పర్వాలేదు అక్కడే కూర్చొండి అని అన్నారు. ఆపై హుజూర్ (స) మా ఇరువురి మధ్యలో కూర్చున్నారు. ఫలితముగా హుజూర్ (స) పాదాల చల్లదనాన్ని మేము గ్రహించసాగాము. అలా హుజూర్ (స) మా మధ్యలో కూర్చున్న తరువాత మీరు నన్ను అడిగిన దాని కంటే ఉత్తమమైన దానిని నేను మీకు చెప్పకూడదా? అని అడిగి, మరల ఇలా అన్నారు: మీరు పడుకునే ముందు 34 సార్లు అల్లాహ్ అక్బర్, 33 సార్లు సుబ్‌హనల్లహ్, 33 సార్లు అల్ హందుల్లిల్లాహ్‌ను పఠించండి. అది మీకు ఒక సేవకుని కన్న ఎక్కువ ప్రయోజనాన్ని చేకూర్చుతుంది. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరల ఇలా వ్రాసారు: ఈ ఘటన ద్వారా తెలియు విషయమేమనగా, ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ధర్మ సంపదను పంచిపెట్టుటలో ఎంత జాగ్రత వహించేవారనగా, హజ్రత్ ఫాతిమా రజి విసురు రాయి విసురు తున్నప్పుడు చేతులు నొప్పిపెడుతున్నాయి అని చెప్పుకున్నా కూడ వారికి సేవకుడిని ఇవ్వకుండా కేవలం దుఆలను నేర్పించారు. అలా వారిని అల్లాహ్ తాలా వైపు మళ్ళించారు. హుజూర్ (స) కోరుకున్నచో హజ్రత్ ఫాతిమా రజికు ఒక సేవకుడిని ఇచ్చేవారు. ఎందుకనగా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చే ధర్మ సంపద అనుసరులలోనే పంచి పెట్టేవారు. హజ్రత్ అలీ రజికు కూడ ఆ సంపదలో హక్కు ఉన్నది. హజ్రత్ ఫాతిమా రజికు కూడ హక్కు ఉన్నది. కాని ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జాగ్రత వహించేవారు. ఆ ధర్మ సంపదను తమ వారిలో పంచిపెట్టుటకు సుముఖతను చూపలేదు. ఎందుకనగా తరువాత కాలంలో ప్రజలు అభ్యంతరం

చేయవచ్చును. చక్రవర్తులు ప్రజల సొమ్మును తమ హక్కుగా భావిస్తుంటారు. కాని హుజూర్ (స) మాత్రం తమ వద్దకు పంచిపెట్టుటకు తీసుక వచ్చిన సేవకులు, సేవకురాల్లలో ముందు జాగ్రతగా ఏ ఒక్కరిని కూడ హజ్రత్ ఫాతిమా రజికు ఇవ్వలేదు. ఇక్కడ గుర్తుచుకోవలసిన విషయమేమనగా, ఆ సంపదలో హుజూర్ (స)కు, హుజూర్ (స) బంధువులకు, దేవునికి హక్కు ఉ ంటుంది. అందులో నుండి వారు ఖర్చు చేసుకోవచ్చును. తమ బంధువులకు కూడ పంచి పెట్టవచ్చును. కాని తమ భాగంలో రాని వస్తువులను ముట్టుకో కూడదు. తమ బంధువులకు, మిత్రులకు కూడ పంచిపెట్టుకోకూడదు. ప్రపంచం ఇలాంటి చక్రవర్తి, ఇలాంటి ఆర్థిక వ్యవస్థకు ఉదాహరణను చూపగలదా?. ఒకవేళ ఎవరైన కనిపించినచో ఆ మహోన్నతుని ఉనికియే కనిపిస్తుంది, ఇతర ధర్మాల వారు వారి సమానమైన ఉదాహారణను ఏ మాత్రం చూపలేరు.

(సీరతున్నబి (స) అన్వారుల్ ఉలూమ్, సంపుటి 1, పుట 544-545)

హజ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ రజి ఇలా ఉల్లేఖించారు:. ఒకరోజు రాత్రి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ కుమార్తే హజ్రత్ ఫాతిమా రజిను చూసిపోవడానికి వచ్చారు. వచ్చి ఇలా అన్నారు: మీరు ఇరువురు నమాజ్ చదవడం లేదా? అని అడిగారు, అందుకు నేను "ఓ రసూలుల్లాహ్! మా ప్రాణాలు దేవుని చేతులో ఉన్నాయి. అతడు మమ్ము మేల్కొల్పినప్పుడే మేము నమాజ్‌కు లేస్తున్నాము" అని సమాధానం ఇచ్చాను. మా సమాధానం విన్న తరువాత హుజూర్ (స )మాకు ఎలాంటి సమాధానం ఇవ్వకుండా తిరిగి ఇంటికి వెళ్ళిపోయారు. అనగా నమాజ్ అంటే తహజ్జుద్ అని అర్థం. తహజ్జుద్ సమయంలో మాకు మేలుకువ రానిచో అది అల్లాహ్ ఇష్టం, అల్లాహ్ తాలా కోరుకున్నచో మేము మేల్కొనేవారము, మేము నమాజ్ సలుపే వారము అని భావించేవారు. ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ సమాధానం విని ఏమి మాట్లాడకుండా ఇంటికి తిరిగి వెళ్ళిపోయారు. మరల నేను విన్నాను. హుజూర్ (స) తిరిగి వెళ్ళుచున్నప్పుడు తమ తొడపై కొట్టుకుంటూ ఇలా అన్నారు: వకానల్ ఇన్‌సాన అక్సర షైయిన్ జదలా అనగా మానవుడు అందరి కన్న ఎక్కువగా వాదనలు చేసేవాడు. ( సహి బుఖారి, కితాబుల్ తహజ్జుద్, బాబ్ తహరీజు న్నబి సల్లల్లాహు అలైహి వసల్లం, అలా ఖియామిల్లైల్ వ న్నవాఫిలు.... హదీస్ సంఖ్య 1127).

ఈ సంఘటనను వివరిస్తు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి ఇట్లన్నారు. ఒకసారి హుజూర్ (స) రాత్రి పూట తమ అల్లుడు హజ్రత్ అలీ రజి, తమ కుమార్తె హజ్రత్ ఫాతిమా రజిల ఇంటికి వెళ్ళి మీరు తహజ్జుద్ చదువుతారా? అని అడిగారు. అనగా అర్ధ రాత్రి లేచి చదివే నమాజ్. హజ్రత్ అలీ రజిఇట్లు వేడుకొనిరి. ఓ దైవ ప్రవక్తా! చదువుటకు ప్రయత్నిస్తాము. కాని అల్లాహ్ తఆలా అభీష్టము మేరకు మాకు ఎప్పుడైనా మెలకువ రానిచో తహజ్జుద్ చదవలేక పోతాము. బదులుగా తహజ్జుద్ చదవండి అని చెప్పి లేచి తమ ఇంటికి బయలు దేరిరి. మార్గములో పదే పదే ఇట్లునుచుండిరి. وَكَانَ الْإِنْسَانُ أَكْثَرَ شَيْءٍ جَدَلًا ఇది పవిత్ర ఖుర్ఆన్‌లోని ఒక సూక్తి. దీని అర్థమేమనగా మానవుడు తమ తప్పిదమును అంగీకరించుటకు అధికంగా వెనుకాడుతాడు. వివిధ రకాల నిదర్శనములు తెలుపుతు తమ పొరపాటును కప్పిపుచ్చుతాడు. దీని భావమేమనగా మాతో ఒక్కోసారి పొరపాటు జరుగుతుందని హజ్రత్ అలీ రజి, హజ్రత్ ఫాతిమా రజి చెప్పే బదులు మేము నిద్ర లేవకూడదని అల్లాహ్ కోరినప్పుడు మేము పడుకొని వుంటామని వారెందుకన్నారు? తమ పొరపాటును అల్లాహ్ తఆలాకు ఎందుకు అంటగట్టినారు. (దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పుట 389-390).

ఈ సంఘటనను మరింత విశదీకరిస్తు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి ఇలా అన్నారు: హజ్రత్ అలీ రజి తమ ఒక సంఘటనను ఇట్లు తెలిపినారు. దానితో బుజువగునది ఏమనగా ఒక సందర్భమున హజ్రత్ అలీ రజి హుజూర్ (స)తో చర్చకు, వాదనకు దారి తీసే విధంగా సమాధానమిచ్చారు. అప్పుడు వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఆగ్రహానికి గురయ్యే బదులు లేదా కోపమును వ్యక్తపరచే బదులు ఎంతో మధురమైన పద్ధతిని వారు అవలంభించారు. హజ్రత్ అలీ రజి బహుశ తమ జీవితములోని చివరి కాలము వరకు దీనితో ఆనందము పొందారు. వారు పొందిన ఆనందమునకు వారే అర్హులు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అయిష్టత వ్యక్తపరచిన పద్ధతిని తెలుసుకొని ప్రతి వివేకి ఆశ్చర్యానికి లోనగును. హజ్రత్ అలీ కరమ్‌హుల్లాహ్ వజ్‌హహు ఇట్లనిరి. బుఖారి హదీసు. అనగా పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక రాత్రి పూట నా వద్దకు, ఫాతిమా రజి వద్దకు వచ్చారు. హజ్రత్ ఫాతిమా పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కుమార్తె. మీరు తహజ్జుద్ నమాజ్ చదవరా? అని వారడిగారు. నేనిట్లు సమాధానమిచ్చాను. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం! మా ప్రాణములు అల్లాహ్ తఆలా అధీనములో వున్నవి. అతడు లేపదలచినప్పుడు లేపుతాడు. హుజూర్ (స) ఈ విషయమును విని తిరిగి వెళ్ళిపోయారు. నన్ను ఏమి అనలేదు. అనంతరం నేను వారితో ఇలావిన్నాను. వారు ముఖము త్రిప్పుకొని వుండిరి. వారు తమ తొడపై చెయ్యి కొట్టుకొంటూ ఇట్లనుచుండిరి. మానవుడు అధిక విషయములలో వివాదమునకు పాల్పడుతాడు. అల్లాహ్! అల్లాహ్! మీకు ఇలాంటి సమాధానము ఇవ్వకూడదని ఎంత మధురమైన రీతిలో వారు హజ్రత్ అలీ రజికి నచ్చ జెప్పారో చూడండి. మరొకరైనచో మొదటగా చర్చకు దిగేవారు. నువ్వు నా స్థాయి, అంతస్తును చూడు. తర్వాత నీ సమాధానమును చూడు. ఈ విధంగా నా మాటను రద్దు చేయు హక్కు నీకున్నదా! అని ప్రశ్నించేవారు. లేనిచో కనీసం ఈ విధంగా వాదనకు దిగేవారు. మానవుడు వివశుడనే, అతని కర్మలన్ని అల్లాహ్ తఆలా అధీనములో వున్నవి, అతడు కోరిన విధంగా చేయించును, అతడు కోరినచో నమాజ్ సలుపుటకు అనుగ్రహించును లేదా అనుగ్రహించక పోవచ్చును, నిర్బంధము పవిత్ర ఖుర్ఆన్ బోధనకు విరుద్ధమను మీ దావా తప్పు. కాని వారు ఈ రెండు పద్ధతులలో ఏ ఒక్క దానిని అవలంభించలేదు. లేక వారిని కోపగించేకోలేదు. లేదా వాదించి హజ్రత్ అలీ రజికి వారి పొరపాటును తెలియజేయలేదు. వారి నుండి ముఖము మరో వైపు త్రిప్పుకొని ఆశ్చర్యమును వ్యక్త పరుస్తు ఇట్లనిరి. మానవుడు కూడ విచిత్రమైనవాడు. ప్రతి విషయములో తమకు అనుకూలంగా ఏదో ఒక సాకు వెతుక్కొని వాదన మొదలు పెడుతాడు. వాస్తవానికి హుజూరు సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా చెప్పడంతోనే ఎన్నో రకాల లాభములు వెలువడినవి. దీనికి బదులు వాదించినచో పదవ వంతు కూడ ఫలితములు వెలువడేవి కావు.

ఈ హదీసు ద్వారా మనకు అనేక విషయములు తెలుస్తున్నవి. వీటి వలన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సద్గుణముల వివిధ కోణములు తెలుస్తున్నవి. ఇదే చోట వాటిని వివరించుట సమంజసమని తెలుస్తున్నది. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ఇట్లన్నారు:

మొదటి విషయము ఏమనగా వారికి ధార్మికత పట్ల ఎంత శ్రద్ధ వుండెనో దీనితో తెలుస్తుంది. రాత్రి పూట తిరుగుతు తమ సమీపుల గురించి తెలుసుకునేవారు. తాము స్వయంగా పుణ్యులుగా వుంటూ, ఇతరులకు పుణ్యముల గురించి సూచించేవారు చాలా మంది వుంటారు. కాని వారి కుటుంబ పరిస్థితి చాలా క్షీణించి వుంటుంది. తమ కుటుంబ సభ్యులను సంస్కరించు ప్రతిభ వారిలో వుండదు. ఇటువంటి వారి గురించే దీపము క్రింద చీకటి అనే సామెత ప్రసిద్ధి చెందినది. అనగా దీపము తమ చుట్టు ప్రక్కల ప్రాంతానికి వెలుగునిచ్చును. కాని స్వయాన దాని క్రింద చీకటి వుంటుంది. ఇదే విధంగా వీరు కూడ ఇతరులకు ఉపదేశములు చేస్తుంటారు. కాని తమ కుటుంబము గురించి చింతించరు. మా కుటుంబ సభ్యులు మా జ్యోతితో ఎందుకు లబ్ధి పొందడం లేదని ఆలోచించరు. ఏ వెలుగుతో వారు ప్రపంచాన్ని కాంతిమయం చేయాలని భావిస్తున్నారో ఆ వెలుగుతో తమ కుటుంబము కూడ ప్రజ్వరిల్లాలని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆశించేవారు. ఈ విషయమును వారు బోధించేవారు, అడపా దడపా పరీక్షించేవారు కూడ. బంధు మిత్రుల సంస్కరణ ఎంతటి చక్కటి ప్రతిభ అనగా అది వారిలో లేకున్నచో సద్గుణములలోని ఒక విలువైన తగ్గుదల ఏర్పడేది.

రెండవ విషయము తెలియునదేమనగా హుజూరు సల్లల్లాహు అలైహి వసల్లం ప్రపంచమునకు బోధిస్తున్న బోధన పట్ల వారికి సంపూర్ణ నమ్మక ముండెను. ఒక్క నిమిషం కొరకు కూడ వారు దానిపై అనుమానపడే వారు కాదు. నవూజుబిల్లాహ్! ప్రపంచవాసులను పిచ్చివారిగా చేయుటకు, తమ ప్రభుత్వమును ఏర్పాటు చేయుటకు హుజూర్ (స) ఈ వ్యవహారమంతయు మొదలు పెట్టారని, వారికెలాంటి దైవవాణి అందేది కాదని ప్రజలు విమర్శిస్తారు. ఈ విమర్శ పూర్తిగా తప్పు. వాస్తవానికి తాము దైవ ప్రవక్త అనే విషయములో

వారికి సాటిలేని విధంగా నమ్మకముండెను. ప్రజలలో ఉద్దేశపూర్వకంగా తమ సత్యమును నిరూపిస్తున్నారు కావచ్చును. అనగా అల్లాహ్ విధించని ప్రార్థన కూడ వారు చేస్తున్నారు. దానిని సలుపుటను విశ్వాసుల పరిస్థితులకు వదిలి పెట్టాడు. అది అర్థ రాత్రి లేచి సలుపబడును. ఆ సమయములో వారు వెళ్లి తమ కుమార్తె, అల్లుడిని వారు తహజ్జుద్ ప్రార్థన చదవాలని వారిని ప్రోత్సహించుట వారికి ఆ బోధనపై వున్న నమ్మకమును తెలియజేస్తుంది. దానిపైనే ప్రజలను వారు నడిపించదలచిరి. ఒక బోధనపై నడుచుట లేదా నడవకపోవుట సమానవే అని తెలిసిన అసత్యుడు ఎవరికి తెలియని సమయమున దానిని పాటించాలని తమ సంతానమునకు ఇలా బోధించలేడు. అనగా బోధనను పాటించినచో లబ్ది కలుగని యెడల రహస్యముగా ఇలా ఉపదేశించ లేడు. ఈ బోధనను పాటించనిదే వైభవము లభించదని ఆ వ్యక్తి హృదయములో నమ్మకమున్నప్పుడే ఇలా ఉపదేశించగలడు. అనగా ఆ బోధనను పాటించినను పాటించకపోయినను ఒక్కటే. కాని రాత్రి పూట ఎవరికి తెలియని సమయమున ఉపదేశించుట మానవుడు దానిని పాటించనిచో గొప్ప ఉన్నత స్థాయి లభించదని లేదా ఆ బోధన ప్రజల వరకు చేరదని నమ్మకమున్నప్పుడు జరుగును.

మూడవ విషయమేమనగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి విషయమును ఎంతో ఓపికతో తెలియపర్చేవారని నిరూపించుటకు నేనీ సంఘటనను తెలిపినాను. ఎవరితో వివాదమాడక చాలా ప్రేమ, ఆప్యాయతతో అతని తప్పును తెలియజేసేవారు. ఈ సందర్భమున కూడ హుజూర్ (స) ప్రశ్నను మేము నిద్రిస్తున్నప్పుడు మాకెలాంటి అధికారము వుండదని హజ్రత్ అలీ రద్దు చేయదలచిరి. ఎందుకనగా నిద్రిస్తున్న వ్యక్తికి తనపై ఎలాంటి పట్టు వుండదు. అతడు నిద్రలో వుండగా ఇప్పుడు ఫలానా సమయమైనది, నేను ఫలానా ఫలానా పనులు చేయాలని అతనికి తెలియదు. అల్లాహ్ తఆలా నిద్ర లేపినచో నమాజ్ చదువుకుంటాము. అప్పుడు అలారమ్ ఘడియారములు లేనందున మరో గత్యంతరము లేకుండెను. ఈ విషయమును విని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఆశ్చర్యము కలుగవలసిందే. ఎందుకనగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హృదయములో వున్నటువంటి విశ్వాసము వారిని ఎన్నడు ఇలా నిర్లక్ష్యము చేయలేదు. తహజ్జుద్ సమయము వారికి తెలియకుండా ఎన్నడు గడవ లేదు. అందుకే వారు మరో వైపు ముఖము పెట్టుకొని మానవుడు మాట వినక జగడమాడుతాడని మాత్రమే అన్నారు. అనగా మీరు భవిష్యత్తులో ప్రయత్నించవలెను. ఇలా సమయము వృథా చేయకూడదు. ఇలా సమయము దాట వేయకూడదు. కావున నేను తర్వాత ఎన్నడు తహజ్జుద్‌ను వీడలేదని హజ్రత్ అలీ కరమ్‌హుల్లాహ్ వజ్‌హహు తెలిపారు.

(సీరతున్నబి (స), అన్వారుల్ ఉలూమ్, సంపుటి 1, పుట 588-590)

ఇంకా ఈ ప్రస్తావన కొనసాగుతున్నది. తర్వాత కూడ జరుగును. ఇన్‌షాఅల్లాహ్.

ప్రస్తుతం పాకిస్తాన్‌లోని పరిస్థితులు మరింత కఠిన తరమగుతున్నాయి. కొందరు ప్రభుత్వ అధికారులు మౌల్వీల మాటలు పట్టుకొని, వారితో ఒప్పందములు కుదుర్చుకొని మనకు ఎంత వరకు నష్టము కలిగించగలరో అంత వరకు నష్టము కలిగించుటకు ప్రయత్నిస్తున్నారు. అందుకే ప్రత్యేకంగా దుఆలు చేయండి. రబ్వాలో నివాసముంటున్న అహ్మదీయులను, పాకిస్తాన్‌లోని ఇతర నగరములలో నివాసముంటున్న అహ్మదీయులను ప్రతి అహ్మదీని అల్లాహ్ తఆలా రక్షించుగాక! దుష్టుల దుష్టత్వము నుండి వారిని రక్షించుగాక! వారి భయంకర, ప్రమాదకర ప్రణాళికల నుండి కాపాడు గాక! వ్యతిరేకులను శిక్షించుటకు అల్లాహ్ తఆలా త్వరగా తగిన ఏర్పాట్లు చేయుగాక!

| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును"<br>(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

జుమా తర్వాత నేను కొన్ని పరోక్ష అంత్యక్రియ ప్రార్థనలు చదివిస్తాను. వారి గురించి సంక్షిప్తంగా వివరిస్తాను కూడ. మొదటి ప్రస్తావన కమాండర్ చౌధ్రి ముహమ్మద్ అస్లమ్ కెనడా గారిది. 2 నవంబర్ 2020వ తేదీన మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. కమాండర్ గారు 1929 సం॥లో గుజ్రాన్‌వాలాలో జన్మించారు. గుజ్రాన్‌వాలాలో మెట్రిక్‌లో మొదటి స్థానము పొందారు. అనంతరం తాలీముల్ ఇస్లాం కాలెజ్, ఎఫ్.ఎస్.సి. ప్రభుత్వ కళాశాల నుండి ఎఫ్.ఎస్.సి. చేశారు. గవర్నమెంట్ కాలెజ్ లాహోర్ నుండి బి.ఎస్.సి. చేశారు. పంజాబ్ యూనివర్సిటిలో డా॥ అబ్దుస్సలాం ఆధ్వర్యములో ఫిజిక్స్‌లో ఎమ్.ఎస్.సి. చేయు అనుగ్రహము పొందారు. 1948 సం॥లో ఫుర్ఖాన్ ఫోర్స్‌లో చేరి పాకిస్తాన్‌లోని కశ్మీర్‌లో నియమించబడిరి. అక్కడ వారిని కశ్మీర్ పోరాట యోధులు, కశ్మీర్ పాకిస్తాన్ అనే బహుమతితో సత్కరించారు. 1955 సం॥లో పాకిస్తాన్ నేవిలో చేరారు. పాకిస్తాన్ నేవల్ అకాడమీలో డైరెక్టర్ మరియు స్టడీస్ కోహాట్‌లో డిప్యూటి ప్రెసిడెంట్ ఆఫ్ ఇంటర్ సర్వీస్ సెలక్షన్ బోర్డ్, నేవల్ హెడ్‌క్వార్టర్ ఇస్లామాబాద్‌లో ఉప డైరెక్టర్ నేవల్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ మొదలగు పదవులలో సేవలందించు అనుగ్రహము వారికి లభించినది. ఎడ్యుకేషనల్ విభాగములో నేవీ కొరకు క్రొత్త పాఠశాలలు, కళాశాలలు తెరుచుటకు ప్రణాళిక రచించుటలో, సముద్ర యూనివర్సిటి ఏర్పాటులో కూడ ప్రాథమిక పాత్ర పోషించుటకు ఈ కీ॥ శే॥లకు అవకాశము లభించినది. పాకిస్తాన్ నేవీ నుండి పదవి విరమణ పొందిన తర్వాత కెనడా వలస పోయారు. ఒక సంవత్సరం మిషన్ హౌజ్‌లో తాత్కాలికంగా సేవలందించారు. అనంతరం 1993వ సం॥లో రిటైర్మెంట్ తర్వాత జీవితము సమర్పించుటకు దరఖాస్తు చేశారు. దానిని హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌రాబె ఆమోదించారు. జమాఅత్‌నకు వారు సేవలందించిన కాలము కూడ 28 సం॥లు వుంటుంది. ఈ కాలములో వారు సెక్రెటరి జాయిదాద్, సెక్రటరి రిష్త వ నాత, అడీష్నల్ సెక్రటరి మిషన్ హౌజ్, హోమియోపేథిక్ క్లినిక్ సహాయకులుగా సేవలందించు అనుగ్రహము పొందారు. మృతులు చాలా మృదుభాషి, నిరాడంబరులు, ప్రతి ఒక్కరితో ఎంతో ఆప్యాయతతో వ్యవహరించేవారు. నమాజులను క్రమం తప్పకుండా చదివేవారు. ఖిలాఫత్ పట్ల అపురూపమైన సంబంధము, అభిమానము కలిగి వుండిరి. జీవితము సమర్పించిన తర్వాత తమ జీవిత ప్రతి క్షణమును జమాఅత్ సేవలో గడుపుటకు పరిపూర్ణ కృషి చేశారు. గత కొద్ది కాలము నుండి తీవ్ర అనారోగ్యానికి గురైరి. కాని అరోగ్యము కలిగినప్పుడల్లా వెంటనే మిషన్ హౌజ్‌నకు వచ్చేవారు. చివరి శ్వాస వరకు ధార్మిక సేవలో నిమగ్నమై వున్నారు. వీరి జ్ఞాపకార్థం వీరి భార్య, ముగ్గురు కుమారులున్నారు. అల్లాహ్ తఆలా మృతునితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక! వారి సత్కర్మలను వారి సంతానము కొనసాగించుగాక! వారి కోడలు నుస్రత్ జహాc ఇట్లు వ్రాసిరి. మృతులు ఎంతో మృదు స్వభావికులు, సహృదయులు, పుణ్యాత్ములు. చాలా నిజాయితితో జీవిత సమర్పణను పూర్తి చేశారు. ఒక ఆదర్శవంతులైన భర్త, తండ్రిగా వుండిరి. జమాఅత్, అల్లాహ్‌తో ముడిపడి వుండుట, నమాజులను క్రమం తప్పకుండా చదువుట గురించి మృతి చెందేంత వరకు తమ పిల్లలకు ఉపదేశించారు. జీవితాంతం తాము స్వయంగా తహజ్జుద్‌తో పాటు నమాజులను క్రమం తప్పకుండా సలిపినారు.

రెండవ జనాజ గౌ॥ షాహీనా ఖమర్ గారు భర్త ఖమర్ అహ్మద్ షఫీఖ్ నజారత్ ఉల్యా డ్రైవర్ గారిది. ఈ షాహీనా ఖమర్ గారి కుమారులు అజీజ్ సమర్ అహ్మద్ ఖమర్ గారు 12 నవంబర్ 2020వ తేదీన మధ్యాహ్నము ఒకటింబావుకు రోడ్డు ఏక్సిడెంట్‌లో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. మరణించే సమయమున మృతురాలి వయసు 38 సం॥లు వుండగా చిరంజీవి సమర్ అహ్మద్ ఖమర్ వయసు 17 సం॥లు వుండెను. షాహీనా ఖమర్ గారు ఇప్పుడు తమ భర్త, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుణ్ణి తమ జ్ఞాపకార్థం వీడినారు. వీరి కుమార్తె అనగా షాహీనా ఖమర్ గారి కుమార్తె ఇట్లనిరి. నా తల్లి చాలా పుణ్యస్తురాలు. నాకు ఎల్లప్పుడు సత్కర్మల గురించి హితబోధ చేసేవారు. తాము స్వయంగా సత్కర్మలలో ముందంజ వేసేవారు. ప్రతి విషయము నాతో పంచుకునేవారు. నాకు చాలా మంచి స్నేహితురాలిగా వుండిరి. నాకు జమాఅత్ పనుల పట్ల అమితాసక్తి

| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును"<br>(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

గలదని నాకు చెప్పేవారు. తమ విషయములన్నియు నాకు చెప్పేవారు. రెండవ ముఖ్యమైన విషయము వారు చెప్పారు. అనగా మాషాఅల్లాహ్ జమాఅత్ పనులలో వారికి చాలా ఆసక్తి వుండెను. సేవ చేయుటకు అనుక్షణం సిద్ధంగా వుండేవారు. ఉన్నత విద్యావంతురాలు కాకున్నను తమ గృహమును చాలా చక్కగా తీర్చి దిద్దారని, తమ పిల్లలను మంచిగా సంస్కరించారని వారి భర్త కూడ వ్రాశారు. ఇప్పుడు వారి కుమారుని ప్రస్తావన గలదు. అనగా చిరంజీవి సమర్ అహ్మద్ ఖమర్ తండ్రి ఖమర్ అహ్మద్ షఫీఖ్ గారు కూడ తమ తల్లితో పాటు ఎక్సిడెంట్‌లో మృతి చెందారు. తాలీముల్ ఇస్లాం కాళాశాలలో ఇంటర్మీడియేట్ మొదటి సం॥లో చదువుతుండెను. అల్లాహ్ తఆలా కృపానుసారము చదువులో చాలా చురుకుగా వుండెను. ఖుద్దామ్‌తో కలిసి చాలా ఉత్సాహము, ఉద్రేకముతో డ్యూటీలు ఇచ్చేవాడు. జమాఅత్ పనులలో చాలా చురకుగా పాల్గొనేవాడు. జయీమ్ (యువకుల స్థానిక అధ్యక్షుడు) ఎప్పుడు పిలిచినా వెంటనే అన్ని పనులు విడిచి వెళ్ళిపోయేవాడు. వారి తండ్రి ఇట్లు తెలిపిరి. కొన్ని సార్లు నేను మూడు, మూడు లేదా నాలుగు నాలుగు రోజులు ప్రయాణములో వున్నను అబ్బు! నేను ఇంటి పనులు చూసుకుంటాను, మీరు కలత చెందకండి, మీరు నిశ్చింతగా మీ విధులు నిర్వహించండి అని నాతో చెప్పేవాడు. వాస్తవానికి అలాగే వుండెను. చాలా బాధ్యత గల బాలునిగా వుండెను. సమర్ అహ్మద్ ఖమర్ పెద్ద సోదరి సమ్రీన్ ఇట్లు తెలిపినారు. నా సోదరుడు అల్లాహ్ కృపానుసారము చాలా మంచిగా వుండిరి. కోపము వారికి వచ్చేదే కాదు. నేను ఎప్పుడైనా కోపగించుకొన్నచో తిరిగి కోపమునకు గురయ్యేవారు కాదు. అలక కూడ ప్రదర్శించేవారు కాదు. పిల్లలతో, సోదరీమణులు, సోదరులతో మంచి సంబంధముండెను. ఇంకా చిన్న సోదరీమణులు, సోదరులు కూడ ఇలాగే వ్రాశారు. అల్లాహ్ తఆలా మృతునితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక! ఈ కుటుంబం మొత్తమునకు సహనము, ధైర్యము ప్రసాదించుగాక! చిన్న పిల్లలకు కూడ పిల్లల తండ్రికి కూడ. వారి కుమారుడు మృతి చెందెను, భార్య కూడ మృతి చెందారు.

మరో జనాజ గౌ॥ సయీదహ్ అఫ్జల్ ఖోఖర్ భర్త ముహమ్మద్ అఫ్జల్ ఖోఖర్ అమరులది. ఈమె అష్రఫ్ మహ్మూద్ ఖోఖర్ అమరుని తల్లి కూడ. వీరి భర్త కూడ అమరులైరి, కుమారుడు కూడ. వీరు 12 సెప్టెంబర్ 2020వ తేదీన కెనడాలో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. భర్త, కుమారులు అమరులైన తర్వాత వారు చాలా కఠిన పరిస్థితులను ఎదుర్కొన్నారు. కాని వారు ప్రతి కష్టమును ఎంతో ఓపిక, ధైర్యముతో ఎదురించారు. చాలా మర్యాదతో జీవితము గడిపారు. ఎప్పుడు ఎలాంటి ఫిర్యాదు నోటితో చేయలేదు. ముగ్గురు కుమార్తెల వివాహములు చేశారు. కొన్ని సం॥ల క్రితం తమ నవయువకుడైన కుమారుడు ఆసిఫ్ మహ్మూద్ ఖోఖర్ గారి ఆకస్మిక మృతి బాధను భరించవలసి వచ్చింది. అప్పుడు కూడ చాలా ఓపిక, ధైర్యమును ప్రదర్శించారు. తమ సమీపులందిరతో ఆప్యాయతగా వ్యవహరించేవారు. ఆతిథ్యములో ముందుండేవారు, పేదల పెన్నిధి. ఖిలాఫత్‌తో విశ్వాసము, గౌరవము, అభిమాన సంబంధముండెను. జమాఅత్ పిలుపులలో అహమహమికతో పాల్గొనేవారు. జీవితాంతం అమరులైన తమ భర్త, తమ కుమారునితో పాటు తమ కుటుంబ ఇతర పెద్దల పేరున దాన ధర్మములు చేసేవారు. వారి తల్లిదండ్రులు గౌ॥ మిర్జా అఫ్జల్ కరీమ్ గారు, సుగ్రా బేగం గారు. ఇస్లాం, అహ్మదియ్యత్ అభిమానులుగా వుండిరి. వీరు గౌ॥ మిర్జా ముజీబ్ అహ్మద్ గారి, మిర్జా ఫజ్లుర్రహ్మాన్ ఈస్ట్ లండన్ గారి పెద్ద సోదరి. ముబారక్ ఖోఖర్ ఆఫ్ లాహోర్ గారి పెద్ద వదిన. ముబారక్ సిద్దీఖి గారి పెద్ద కాలమ్మ. మృతురాలు అల్లాహ్ తఆలా కృపానుసారము వసియ్యత్ చేసి వుండిరి. వీరి వెనుక వీరి జ్ఞాపకార్థం గౌ॥ బిలాల్ అహ్మద్ ఖోఖర్ గారు, ముగ్గురు కుమార్తెలు తయ్యిబహ్ ఖురైషీ, తాహిరహ్ మాజిద్, సమీనా ఖోఖర్ గారున్నారు. అల్లాహ్ తఆలా మృతురాలి స్థాయి అంతస్థులను పెంచుగాక! వారితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక! ఈ పిల్లలు కూడ తమ తల్లి పుణ్యములను అలవర్చుకొందురు గాక!

--- ఖుత్బా సానియా ---

| ఇమామ్ వాక్యములు | "ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాదించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
|---|---|

SUFI AHMAD Sb. Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

(2వ పేజి తరువాత)

ఈ దైవ నిర్మూలన చర్య వలన ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ చవి చూచిన అవమానాన్ని గుణపాఠ చిహ్నముగా నిర్ధారిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇలా ఉపదేశించారు.

" ఒక వివేకము గల వ్యక్తికి కల్గిన ఈ అవమానము తక్కువేమి కాదు. అతని మర్యాద, సిగ్గుమాలిన మరియు నీచమైన అలవాట్ల కాగితాలు అతనికి వ్యతిరేకముగా కోర్టులో ప్రవేశపెట్టినది. అందరికి చదివి వినిపించబడినది. మౌల్వీగా ఉండి ఇలాంటి నీచమైన చర్యలకు పాల్పడినాడని అక్కడ వున్న శ్రోతలందరికి తెలిసింది. ఇంతకంటే నీచమైన చర్య, నీచమైన అలవాట్లు, నీచమైన సంస్కారం అధికారుల ముందు, ప్రజల ముందు బహిర్గతమగుట గౌరవ ప్రదమైనదా లేదా అగౌరవమైనదా? ఇలాంటి ద్వేషపూరితమైన, నీచమైన నడవడిక వలన కోర్టు మందలించుట కీర్తి చేకూరుస్తుందా? దీనితో మౌల్వీ స్థాయికి దిగజారిపోతుందా?.

(మజ్మూఅ ఇష్తిహారాత్ సంపుటి 3, పుట 202-205)

మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ రైలుబండి ఆగమన సమయంలో బటాల రైలు స్టేషన్‌కు వచ్చి హజ్రత్ మసీహ్ మౌవూద్(అ)ను చూడాలని, వారి దావాల పరిశీలన కోసం ఖాదియాన్ వెళ్ళాలనుకొను వారిని మీరు ఖాదియాన్ వెళ్ళకూడదు, అక్కడ అధర్మం, అసత్యం తప్ప మరేమి లేదని తప్పుదోవ పట్టించేవాడు. అయినా కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) స్థాపించిన ఈ సంస్థ యదావిధిగా అభివృద్ధి చెందినది. తమరి (అ) సంస్థలో చేరినవారి సంఖ్య నిత్యం పెరుగుతూపోయింది. దీనికి విరుద్ధముగా మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ పరిణామము ఏమైనది?. దీని గూర్చి జమాఅత్ అహ్మదియ్య రెండవ ఉత్తరాధికారి ఇలా ఉపదేశించారు.

" హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) కు వ్యతిరేకముగా తీర్మాణము ప్రవేశపెట్టిన కొద్ది కాలంలోనే అల్లాహ్ తాలా మౌల్వీ సాహెబ్ గౌరవాన్ని ప్రజల హృదయాల నుండి తొలిగించాడు. తీర్మాణము ప్రచురించక ముందు లాహోర్, పంజాబ్ రాజధాని వంటి పట్టణాల్లో నివసించేవాడు. ముహమ్మద్ హుస్సేన్ చూసి గౌరవముగా నిలబడే వారు. కనుచూపు మేర అతని గౌరవార్థం లేచి నిలబడి వుండేవారు. ముస్లిం గౌరవాన్ని చూసి ఇతర ధర్మస్థులు కూడ వారిని గౌరవించేవారు. ప్రతిచోట వారికిగౌరవం లభించేది. ప్రభుత్వ అధికారులు, గవర్నర్ , గవర్నర్ జనరల్ లాంటి గొప్ప వ్యక్తులు మర్యాద పూర్వకముగా కలిసేవారు. కాని ఈ తీర్మానము ప్రచురించాకా ఎలాంటి బహిరంగ ప్రయత్నం లేకుండా అతని గౌరవం క్షీణించసాగింది. ఎంతగా అంటే చివరికి అతడు నాయకునిగా వ్యవహరిస్తున్న తెగవారు కూడ వారి నుండి దూరమైనారు. నేను స్వయముగా అతన్ని చూసినాను. స్టేషన్‌లో ఒంటరిగా చేతులతో వీపుపై తన భారి సామానును తీసుకొని పోవుచుండేవాడు. నలువైపుల జనం తోస్తుండేవారు. ఎవరూ మాట్లాడేవారు కాదు. అతనిపై నమ్మకం లేక బజారులో సరుకులు కూడ ఇవ్వకుండిరి. ఇతరుల ద్వారా సరుకులు తెప్పించుకునేవారు. స్వంత ఇంటివారు దూరమైనారు. కొడుకులు భార్య కలువకుండిరి. ఒక బాలుడు ఇస్లాంను వీడినాడు. మొత్తం మీద చివరకు అన్ని రకాల అపకీర్తులను మూట కట్టుకొని ఈ ప్రపంచం నుండి వెళ్ళిపోయినాడు. అతని జీవిత చివరి క్షణాలు ఈ సూక్తిని బలపరుస్తూ గడిచిపోయాయి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇలాంటి దురదృష్టవంతులను గూర్చి తన ఫార్సీ కవిత్వంలో ఇలా వ్రాసినారు.

అనగా ఓ దురదృష్టవంతుడా! నాపై అవిశ్వాస ముద్ర వేయుటకు సిద్దమైనావు. నీ ఇల్లు ఎడారిగా మారింది. మరి నీవు ఇతరులను అవిశ్వాసులుగా చిత్రీకరిస్తున్నావు.

**నూరుల్ ఇస్లాం శాఖ:**
**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

రెండవ ఉదాహరణ పండిత్ లేఖ్రాం భయంకర మరణము. పండిత్ లేఖ్రాం దుర్భాషలాడు అజ్ఞాని, విద్యాపరమైన పరిజ్ఞానం లేని వ్యక్తి. ఇస్లాంను ఎగతాళి చేయుటలో అతడు హద్దులు దాటాడు. నవూజ్‌బిల్లాహ్ ఇస్లాం తప్పుడు మతం అని అతడు ప్రగాఢంగా విశ్వసించేవాడు. ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను దూషించేవాడు. పవిత్ర ఖుర్‌ఆన్‌ను పరిహసించేవాడు. ఇతడు ఖాదియాన్‌కు వచ్చి తన ధర్మానికి చెందిన ఆర్యుల వద్ద బస చేసినాడు. ఖాదియాన్‌లో ఉన్నంత కాలం అసభ్యంగా వ్యవహరిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ను దూషిస్తూ, నాతో చర్చించుటకు రా లేదా నాకు ఏదైన చిహ్నము ఎందుకు చూపించవని తిక్క మాటలు మాట్లాడేవాడు. అతడు ఖాదియాన్‌లో ఉన్నంత కాలం ఇదే దినచర్యను కొనసాగించాడు.

ఖాదియాన్ నుండి వెళ్ళిన తరువాత అతని దుర్మార్గపు చర్యలు తారా స్థాయికి చేరుకున్నాయి. అతడు తన గ్రంథాలలో ఇస్లాం, ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ఇతర ప్రవక్తల వ్యక్తిత్వాల పట్ల అసభ్యకర రచనలు వ్రాసినాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) భవిష్యవాణులను పరిహసించాడు. దీనికి అతని గ్రంథాలు "ఖబ్తే అహ్మదియ్య " "తక్‌జీబే బరాహీనే అహ్మదియ్య " నిదర్శనాలు. ఈ గ్రంథాలలో చాలా అసభ్యకర, అమర్యాద రచనలు చేసి తానే స్వయముగా అల్లాహ్ తాలా క్రోధానికి గురైనాడు.

1887లో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) తన గ్రంథము " సుర్మ చష్మ ఆర్యా" ప్రచురించారు. ఇందులో పవిత్ర ఖుర్‌ఆన్ మరియు వేదముల స్థాయిని పోల్చి చూచుటకు ఆర్యా సమాజ పండితులను చర్చకు రమ్మని అహ్వానించినప్పుడు పండిత్ లేఖ్రాం హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)తో చర్చకు ముందుకు వచ్చాడు. ఆ తరువాత దైవ శిక్షకు గురైనాడు.

అతడు ఇలా వ్రాసినాడు. " ఓ పరమేశ్వరా! ఈ రెండు ధర్మాలలో నిజమైన తీర్పు ఇవ్వుము. ఎందుకనగా అసత్యవాది సత్యవాది వలే నీ అస్థానంలో గౌరవమును పొందలేడు."

లేఖ్రాం చిహ్నాన్ని కోరుతు గర్వముతో ఇలా వ్రాసినాడు. " దైవ చిహ్నము చూపించుము. చర్చకు రాకున్న సరే అల్లాహ్ వైపు నుండి నా గూర్చి ఏదైన తీర్మాణము చేయు దైవ తీర్మాణమును కోరుకొమ్ము. (లేక్రాం)."

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఫిబ్రవరి 20, 1886న విడుదలైన ప్రకటనలో లేఖ్రాంను ఇలా వివరణ అడిగినారు. నీ గూర్చి చేయబోవు భవిష్యవాణిలో నీకు దు:ఖము చేకూర్చు విషయమున్నచో అటువంటి విషయాన్ని బహిర్గతము చేయాలా? వద్దా?. దానికి సమాధానముగా ఎంతో గర్వంతో నేను నీ భవిష్యవాణులను పనికి మాలిన మాటలుగా భావిస్తానని వ్రాసినాడు. నాగురించి నీ ఇష్టం వచ్చినట్లు ప్రచురించుకో నాకు ఎలాంటి అభ్యంతరము లేదు మరియు నేను దేనికి భయపడను. అని ప్రగల్భాలు పలికినాడు.

నిర్ణీతమైన గడువుతో కూడిన భవిష్యవాణి ప్రవేశపెట్టమని లేఖ్రాం పట్టుబట్టెను. అందుచే ఫిబ్రవరి 20, 1893న దుఆల ఫలితముగా తెలుపబడినదేమనగా, నేటి నుండి అనగా ఫిబ్రవరి 20, 1893 నుండి ఆరు సంవత్సరాల వ్యవధిలోపు మరణమిచ్చు గొప్ప శిక్షపడును. తీనికి తోడు అరబి భాషలో ఈ దైవవాణి చేయబడింది .......... అనగా ఇది ఒక నిర్జీవమైన దూడ. ఇందులో నుండి నిరర్థకరమైన చప్పుడు వస్తుంది. దీని కొరకు దు:ఖ కరమైన శిక్ష గలదు.

తమరు (అ) ఫిబ్రవరి 20, 1893 ఈ దైవవాణిని పత్రికా ప్రకటన ద్వారా తెలియపరిచారు. ఆ పత్రికా 2,3వ పేజిలో ఇలా వ్రాయబడింది. తమరు (అ) ఇలా వ్రాసినారు.

" ఈ భవిష్యవాణి ప్రచురించి ముస్లింల, ఆర్యుల మరియు క్రైస్తవులపై నేను వ్యక్తపర్చున దేమనగా ఒకవేళ నేటి నుండి ఆరు సంవత్సరాల వ్యవధిలో అసాధరణమైన మరియు దైవభీతితో కూడిన శిక్ష పడనట్లయితే నేను అల్లాహ్ వైపు నుండి కాదని, నాకు దేవునితో ఎలాంటి సంబంధము లేదని భావించుము."

మళ్ళి ఇలా వ్రాసారు: " ఈ వకీల్ ద్వారా వారికి పడు ఈ శిక్ష దూరము కావాలని ఆర్యులందరు దువా చేయాలి."

ఆర్యా ధర్మానికి చెందిన కొందరు పత్రికా విలేకరులు తమనీచ బుద్ధితో ఈ భవిష్యవాణి గౌరవాన్ని దిగజార్చాలనే ఉద్దేశంతో కల్పితాలు సృష్టించారు. ఆ సందర్భములో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) వారి మాటలను తీవ్రంగా ఖండిస్తూ ఇలా ఉపదేశించారు.

"నేను ఇప్పుడు మాట్లాడుట నిర్ణీత సమయం కంటే ముందని నాకు తెలుసు. అభ్యంతరం తెలుపువారి ఆలోచన ప్రకారముగా ఏదైన చిన్న జబ్బు లేదా నొప్పి లేదా కలరా వ్యాధి లాంటివి సోకి కొద్ది రోజులలో మళ్ళి సాధారణ స్థితికి వచ్చినట్లయితే అది భవిష్యవాణి వలన వచ్చిన జబ్బు కాదని నేను ఈ సందర్భంగా మరోసారి అంగీకరిస్తున్నాను. చిన్న చిన్న వ్యాధులు ప్రతి ఒక్కరికి సోకుతాయి. మనందరం కూడ ఎప్పుడో ఒకప్పుడు అలాంటి జబ్బుల బారిన పడుతుంటాము. ఇదే జరుగుతే నేను పేర్కొన్న శిక్షకు నేను అర్హున్ని అగుదును. ఒకవేళ దైవ క్రోధాన్ని వ్యక్త పరుస్తూ స్పష్టమైన చిహ్నము బహిర్గతమైనచో అది అల్లాహ్ వైపు నుండి వచ్చిందని గుర్తుంచుకోండి.

(బర్కాతుద్దుఆ,రూహాని ఖజాయిన్ సంపుటి 6, పుట 2)

ప్రపంచ వాసులు ఈ భవిశ్యవాణి ఎప్పుడు, ఎలా పూర్తి అగునని ఎదురుచూస్తున్నారు. మరొ ప్రక్క పండిత్ లేఖ్రాం తన అంతాన్ని పూర్తిగా మైమరచి అహంకారముతో దుర్భాషలాడుతుండెను. మరొవైపు ఈ ప్రవక్తను దూషించిన వ్యక్తికి, దుర్భాషలాడు వానికి శిక్షించుటకు దేవదూతలు అతనివైపు పరుగెత్తుకుంటు వస్తుండిరి. భవిష్యవాణి చేసిన తరువాత 5వ సంవత్సరపు మొదటి మాసం అనగా మార్చి 1897ఆరంభములో దైవ నిర్ణయం ప్రకారం అతడు సుతి మొత్తని కత్తితో అంతమొందించబడెను.

దీని పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. లేఖ్రాం ఆ రోజులలో లాహొూర్ పట్టణ ఒక వీధిలో గల ఒక ఆర్యసోదరుని ఇంట్లో నివాసముండెవాడు. 6 మార్చి 1897 శనివారం రోజున పండిత్ లేఖ్రాం పండితుల వస్త్రాలను ధరించి పై అంతస్తులో కూర్చొని ఏదో వ్రాస్తుండెను. వ్రాయడం ముగిసిన తరువాత పొట్ట భాగాన్ని ముందుకు అనుకుంటూ ఆవలింత తీసాడు. హిందూ ధర్మాన్ని స్వీకరించుటకు అతని వద్దకు కొన్ని రోజుల క్రితం వచ్చిన ఒక నవ యువకుడు. ఆ రోజు సాయంత్రం దుప్పటి కప్పుకొని అతని వద్దనే కూర్చొని యుండెను. అతడు తన హస్తముతో కటారిని లేక్రాం పొట్టలో దింపెను. దానితో అతడి ప్రేగులు బయటపడెను. అప్పుడు లేఖ్రాం ఎద్దుల వలె పెద్దగా అరవసాగెను. ఆ అరుపులు విని అతని భార్య, అతని తల్లి అతని గదికి వచ్చే సరికి హంతకుడు పారిపోయెను. ఆ తరువాత పోలిసులు లేఖ్రాంను లాహొూర్ మేవ దావాఖానకు తీసుకవచ్చారు. ఆ సమయంలో అక్కడ ఉన్న డా॥ పీరు గారు అతనిని బ్రతికించుటకు అన్ని విధాలుగా కృషి చేసినాడు, కాని దైవ ప్రవక్తను దూషించు ఈ దుర్మార్గుడు రాత్రి మొత్తం మరియు మరుసటి రోజు కొంత సమయం వరకు తల్లడిల్లి మరణించెను.

ఈ విధముగా దైవదూత భవిష్యవాణి ఇస్లాం మరియు పవిత్ర ప్రవక్త సత్యాన్ని సూర్య కిరణాల వలె వెలుగతూ వైభవోపేతమైన రీతిలో పూర్తి అయ్యి తమరి సత్యాన్ని మరియు తమరు అల్లాహ్ వైపు పంపబడిన వారనుటలో ఎలాంటి సందేహము లేదనుటకు ఇదొక గొప్ప చిహ్నముగా మిగిలింది.

లేఖ్రాం మరణవార్తను విని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మానవ సానుభూతి దృక్ఫథంతో చాలా బాధను వ్యక్తపర్చినారు. మరోవైపు

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All..Hatred for None

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 6. Thursday, 21 JAN 2021 Issue No. 03.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

దైవవాణి పూర్తి అయినందుకు అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపారు. తమరు ఇలా ఉపదేశించారు. “అతడు యుక్త వయస్సులో ఒక కఠినమైన శిక్షకు గురై మరణించుట మానవ సానుభూతి పరంగా నాకు చాలా బాధ కల్గింది. కాని మరోవైపు అల్లాహ్ తాలా ముందే తెల్పిన మాటలు పూర్తి కావడం వలన మేము దేవుని కృతజ్ఞతలు తెల్పుచున్నాము. మా హృదయ రహస్యములు ఎరుగు ఆ దేవుని మీద ఒట్టు భయంకర మరణంలో చిక్కుకున్న అతడు లేదా మరేవరైనా మా సానుభూతితో బ్రతుకుతాడను కుంటే మేము తప్పక రక్షింతుము. కాని ఇది దేవుని వైపు నుండి గొప్ప చిహ్నము. అతని దాసున్ని పరిహసించిన వాడు మేలుకోవాలని అతడు ఇలా చేసినాడు. ” ( మజ్ముఅ ఇష్తిహారాత్ సంపుటి 2, పుట 337-338)

మూడవ ఉదాహరణ మెజిస్ట్రేట్ లాలాచందూ లాల్ అంతము మౌల్వీ కరీమొద్దీన్ మొదటి కేసులో అపజయాన్ని పొందిన తరువాత జనవరి 26, 1903లో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) మరియు హకీం ఫజలొద్దీన్ గార్లకు వ్యతిరేకముగా కాఫ్‌రాలో గల జిల్లా మెజిస్రేట్ జహలం కోర్టులో క్రిమినల్ కేసు వేసినాడు. దీనికి కారణం ఏమనగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) తన రచన మవాహిబుర్రహ్మాన్ (1903)లో నన్ను కజ్జాబ్ (అసత్యవాది) అని సంబోధించాడని, ఇలాంటి పదాలు అవిశ్వాసుడైనా వలీద్ బిన్ ముఘైరా కోసం గతంలో వాడబడినవని అలాంటి పదాలు నా పట్ల వాడి నన్ను అవమాన పరిచాడని, నన్ను అవిశ్వాసుడితో పోల్చినాడని కేసు పెట్టినాడు. మౌల్వీ సాహెబ్ కేసు దాదాపు 2 సంవత్సరాల వరకు వివిధ కోర్టులలో ప్రవేశపెట్టబడింది. ఈ కేసు విషయములో ఎందరో ప్రముఖులు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ను ఇబ్బందులకు గురి చేయాలని ప్రయత్నించారు. కాని చివరకు అలాంటి వారందరు భయంకర పరిస్థితులకు గురైనారు. మౌల్వీ కరీమొద్దిన్ కూడ చివరకు కజ్జాబ్ (అసత్యవాది) అని, దుర్మార్గుడని కోర్టు నుండి అవమానంను పొందినాడు. అతడు కూడ భయంకర అవమానాన్ని చవి చూశాడు. జూన్ 29న ఈ కేసు గుర్దాస్‌పూర్ కోర్టులో ఆర్య సమజానికి చెందిన లాలా చంద్‌లాల్ బి.ఏ ప్రథమ శ్రేణి మెజిస్ట్రేట్ సమక్షంలో ప్రవేశ పెట్టబడింది. జిల్లా గుర్దాస్‌పూర్ మెజిస్ట్రేట్ లాలా చందులాల్ స్వభావములో ఆరంభం నుండే వ్యతిరేకత, పక్షపాత వైఖరి వ్యక్త మగుచుండెను. గుర్దాస్‌పూర్ ఆర్యులందరు అతనితో కలసి ఈ వ్యక్తి మన శత్రువని, మన నాయకుడు లేఖ్రాంను హత్య చేసినవాడని అతడు ఇప్పుడు నీ చేతిలో చిక్కిన వేట అని, మన జాతి వారందరు నీపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, నీవు గనుక అతనికి శిక్ష వేయకపోతే నీవు జాతికి శత్రువు అవుతావని రహస్య ప్రణాళిక రచించారు. అందుకు అతడు మెదటి పేషిలోనే నేను న్యాయపరమైన చర్య తీసుకుంటానని మెజిస్ట్రేట్ వారితో వాగ్దానం చేసినాడు. న్యాయపరమైన చర్య అనగా కేసు నడుస్తున్నప్పుడు లేదా కేసు ఆరంభములోనే ఎలాంటి హామి స్వీకరించకుండానే అపరాధిని జైలుకు పంపే అధికారం మెజ్రిస్టేట్‌కు గలదు.

ఈ అపవిత్ర రహస్య ప్రణాళిక కూడ హజ్రత్ మౌల్వీ సయ్యద్ సర్వర్ షా గారికి తెలిసింది. వారు 14 మార్చి1904న జరుగు పేషి ఏర్పాట్లను పరిశీలించుటకు గుర్దాస్‌పూర్‌కు వచ్చి యుండిరి. పేషి కంటే ఒక రోజు ముందు హజ్రత్ మసీహ్ మౌవూద్(అ) గుర్దాస్‌పూర్ చేరుకున్నాక ఈ విషయాన్ని హుజూర్(అ)తో చెప్పుట అనివార్యమని మౌల్వీ గారు భావించి పూర్తి వివరాలను విన్నవించిరి. వారు వినిపించే విషయాలను హుజూర్ (అ) నిశబ్ధముగా వినసాగిరి. కాని ఎప్పుడైతే మీరు వారి చేతిలో చిక్కన వేట అనే పదాన్ని విన్నారో ఒక్కసారిగా లేచి కూర్చొని నేను అతడి చేతిలోని వేటనా?. నేను వేటను కాదు పులిని, దైవ పులిని. వారు దైవపులిపై చేయి వేయగలరా? అలా వేసి చూడమనూ అని అనిరి. ఎప్పుడు క్రిందికి వంగి వుండే వారి కన్నులు ఆ సమయంలో పులి కన్నుల వలే ఎర్రగా మారి మెరుస్తుండెను. వారి ముఖం కూడ కోపంతో ఎర్రగా మారిపోయెను.

వారు ఆ స్థితి నుండి తేరుకున్నాక ఇలా ఉపదేశించిరి. నేను ఏమి చేయాలి?. నేను నీ ధర్మం కొరకు చేతికి, కాళ్ళకు బేడీలు వేసుకొనుటకు కూడ సిద్ధమేనని అల్లాహ్ సమక్షంలో మొర పెట్టుకున్నాను. కాని నేను నిన్ను అవమానం నుండి రక్షిస్తానని అతడు (అల్లాహ్) నాకు ధైర్యానిస్తున్నాడు.

ఒకవైపు శత్రువు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాడు. మరోవైపు దేవుడు తన దాసుడిని అవమానాల నుండి రక్షించుటకు ఈ ప్రణాళికను సిద్ధం చేస్తున్నాడు. హుజూర్ (అ) హఠాత్తుగా వాంతి వచ్చి నోటిలో నుండి రక్తం పడింది. వెంటనే ఒక ఆంగ్లేయ వైద్యుడు డా॥ ఎస్.పి మోర్ స్థానిక దవాఖానలో సివిల్ సర్జన్‌గా సేవలందించే వాడు. పిలిపించబడినాడు. వారు వైద్య పరిక్షలు చేసి వీరికి ఒక నెల రోజులు విశ్రాంతి అవసరమని అందుకు తగిన సర్టిఫికెట్ ఇచ్చి ఇలాంటి పరిస్థితులలో కోర్టుకు వెళ్ళడం మంచిది కాదని చెప్పారు. ఈ కారణం వలన హుజూర్ (అ) పేషి కంటే ముందే ఖాదియాన్‌కు బయలు దేరినారు.

మరుసటి రోజు పేషి రోజున ఆ సర్టిఫికెట్‌ను మెజిస్ట్రేట్ ముందు ప్రవేశపెట్టబడింది. అతడు ఆశ్చర్యపోయెను. సాక్ష్యము ఇచ్చుటకు ఆ డాక్టర్‌ను పిలిపించాడు. ఆ డాక్టర్ వచ్చి నా సరిఫికెట్ నిజమని, నా సర్టిఫికెట్ అన్ని ఉన్నత న్యాయస్థానాలలో చెల్లుతుందని చెప్పారు. అప్పుడు మెజిస్ట్రేట్ చేసేది ఏమి లేకా కేసు ను మరో తేదికి వాయిదా వేసాడు.

రెండవ పేషికి ముందు సివిల్ సర్జన్ స్వయముగా హుజూర్ (అ) ను చూచుటకు ఖాదియాన్ వచ్చినాడు. తమరి ఆరోగ్యాన్ని పరివీలించి ఆరు వారాల పాటు విశ్రాంతి అవసరమని, ఈ సమయంలో ప్రయాణం చేయుట ఆరోగ్యానికి మంచిది కాదని సర్టిఫికెట్ ఇచ్చినాడు. ఈ విధముగా అల్లాహ్ తాలా తన దూతను ప్రతి అవమానము నుండి రక్షించుదునని శుభవార్తనిచ్చి యున్నాడు. అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం పక్షములో ఈ దైవ ప్రణాళికను వ్యక్తపరుస్తూనే మరోవైపు లాలా చందూ లాల్ స్వయముగా దైవ క్రోధానికి గురి చేయు సామాగ్రి సిద్ధమైనది. ఈ దైవ ప్రణాళిక గూర్చి అల్లాహ్ తాలా స్వయముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు మొదలే తెలియపర్చినాడు. కోర్టులో కేసు నడుస్తున్న సమయంలో కొందరు అహ్మదీయేతర ప్రముఖులు వచ్చి తమరి పట్ల సానుభూతి వ్యక్తపరుస్తూ చందూలాల్ ఉద్ధేశము మిమ్ముల్ని బంధిచాలని ఉన్నట్లుగా తెలుస్తుంది. ఈ మాటలు విని పరుపు మీద పడుకున్న తమరు హఠాత్తుగా లేచి కూర్చొని ఇలా ఉపదేశించారు.

“నేను చందులాల్‌ను న్యాయస్థాన కుర్చిపై ఉన్నట్లుగా చూచుట లేదు.” (అల్ హకమ్, 14 జులై 1904)

దీని పూర్వ పరాలు ఇలా గలవు. గుర్దాస్‌పూర్ జైలులో ఒక ఖైదిని ఉరి తీయవలసి వుండెను. దీని కొరకు చందులాల్ నియమించబడెను. నేను చాలా సున్నిత మనస్సు గలవాడనని, అపరాధిని ఉరితీస్తూ చూడలేనని, నన్ను క్షమించి ఈ బాధ్యత నుండి తప్పించగలరని చందులాల్ ఉపకమీష్నర్‌కు విన్నవించుకున్నాడు. ఉపకమీష్నర్ ఆ బాధ్యతను మరొక మెజిస్ట్రేట్‌కు అప్పగించాడు. మరియు చందులాల్‌ను గూర్చి ఇతడు క్రిమినల్ కేసులు చూచుటకు అర్హుడు కాదని ప్రభుత్వానికి నివేదిక పంపినాడు. ఈ నివేదిక ఆధారముగా చందులాల్ అదనపు సహాయక కమిష్నరి నుండి తొలిగించబడి సాధారణ న్యామూర్తిగా నియమించబడి గుర్దాస్‌పూర్ జిల్లా నుండి ముల్తాన్ జిల్లాకు బదిలీ చేయబడినాడు. ఈ విధముగా దుర్మార్గులు దైవదూతను అపకీర్తి పాలు చేయుటకు చేసిన ప్రణాళికలన్ని పటా పంచలైనాయి. అతడు ఈ అవమానాన్ని తట్టుకోలేక పిచ్చివాడై మరణించాడని తరువాత తెలిసింది.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz